నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 26 జనవరి 2025 15 పేజీలు


### ఇందిరమ్మ పేరు పెడితే

# ఇండ్లు ఇచ్చే ప్రసక్తే లేదు

- మోదీ ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లకు ఇందిరమ్మ పేరెట్లా పెడతారు?
- కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధాని ఫోటో కూడా ఉండాల్సిందే
- అవినీతిలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది
- ఎన్నికలెప్పుడొచ్చినా కరీంనగర్ కార్పొరేషన్ ఇగ బీజేపీదే..
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

-బండి సంజయ్ సమక్షంలో కరీంనగర్ మేయర్ సునీల్ రావు, ఇద్దరు కార్పొరేటర్లు చేరిక





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసే ఇండ్లకు 'ఇందిరమ్మ' పేరు పేడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లోని ఎస్ బీఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ సునీల్ రావుతోపాటు ఇద్దరు కార్పొరేటర్లు, వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారందరినీ బీజేపీలో సాదరంగా ఆహ్వానిస్తూ బండి సంజయ్ కాషాయ కండువా కప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం (మిగతా 2లో)

### గణతంత్ర దినోత్సవం నుంచి

# 4 నూతన పథకాల ప్రారంభం

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి
- ప్రతి మండలంలో ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి
- నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభించ నున్నామని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య (మిగతా 2లో)






### మౌలిక సదుపాయాల కల్పనే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య – కథలాపూర్**

గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని దుంపేట, దూలూరు, సిరికొండ, చింతకుంట గ్రామాల్లో రూ: 46లక్షలతో సిసీ, బిటి, మురికి కాలువ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. మండల పరిధి లో రూ: కోటి 25 లక్షలతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.దరఖాస్తులను నాలుగు గోడల మధ్య పరిశీలించకుండా ప్రజల మధ్యే చర్చించి అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. గెలిచిన సంవత్సరం లోనే కలిగోట సూరమ్మ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించామని తెలిపారు.ఆ ప్రాజెక్టు పనులు పూర్తి ఐతే మన ప్రాంతంలో భూ గర్భ జలాలు పెరిగి సాగు, తాగు నీటిని ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రేషన్ కార్డులు ఈ నెల 26 నుండి ప్రారబిస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజక వర్గం కు 3500ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని (మిగతా 2లో)

# ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత

**సూర్య రాజన్న సిరిసిల్ల**

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

-ప్రతిజ్ఞ చేసిన ఉద్యోగులు, సిబ్బంది

2లో




ISO 9000: 2015 CERTIFIED

జగిత్యాల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

Cell: 9885622295

26 JANUARY REPUBLIC DAY

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

# శ్రీలత హాస్పిటల్

Regd. No. 921

మెటర్నిటీ, సర్జికల్, జనరల్ & లాప్రోస్కోపిక్

Dr. G. Sreelatha
MBBS, DGO (Obstetrician & Gynecologist)

Dr. G. Hemanth
MS (General & Laproscopic Surgeon)

శ్రీరామ థియేటర్ ప్రక్కన, జగిత్యాల

# ఇందిరమ్మ' పేరు పెడితే ఇండ్లు ఇచ్చే ప్రసక్తే లేదు

*(మొదటి పేజీ తరువాయి)*

ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ బియ్యంపై ప్రధాని ఫోటో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఇకపై కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధానమంత్రి కూడా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉచిత బియ్యం ఎందుకు సరఫరా చేయాలని ప్రశ్నించారు. అవసరమైతే కేంద్రమే నేరుగా పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసే విషయాన్ని ఆలోచిస్తామని స్పష్టం చేశారు. దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులపై ఎంఒయూలు జరిగాయంటూ జరుగుతున్న ప్రచారమంతా హంబక్ అని కొట్టిపారేశారు. గత పదేళ్లలో 5 లక్షల కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడులు రాబోతున్నాయని అవగాహన ఒప్పందాలు చేసుకున్నారని, ఆచరణలో మాత్రం పదో వంతు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. "రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా... 2014 నుండి నేటి వరకు దావోస్ పెట్టుబడులకు సంబంధించి ఎంత మొత్తంలో ఎంఒయూలు జరిగాయి? ఎంత మందికి ఉద్యోగాలిస్తామన్నారు? ఆచరణలో ఎన్ని పెట్టుబడులు వచ్చాయి? ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలి" అని సవాల్ విసిరారు. నరేంద్రమోదీ నాయకత్వంపై నమ్మకంతో, పార్టీ సిద్ధాంతాలు నమ్మి బీజేపీలో చేరుతున్న కరీంనగర్ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు స్వప్న, శ్రీదేవిలకు సాదర స్వాగతం. బీజేపీలో మీ చేరిక వందకు వంద శాతం ఉపయోగపడుతుంది. బీజేపీలో చేరుతామని చాలా మంది వస్తున్నారు... అయితే భూకబ్జాలకు పాల్పడే వారిని బీజేపీలో చేర్చుకోబోం. కరీంనగర్ అభివృద్ధికి నిధులు తెచ్చిందెవరో నిన్నటి కేంద్ర మంత్రి రాకతో ప్రజలకు తేటతెల్లమైంది. ఇకపై ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీదే అని అన్నారు.కేంద్రం నుండి నిధులు తెచ్చినా గత 10 ఏళ్లుగా ఏనాడూ బీఆర్ఎస్ నన్ను పిలవలేదు. స్మార్ట్ సిటీ పైసలు రాకుండా నేను కొట్లాడి తెస్తే... నన్ను పిలవకుండా బీఆర్ఎస్ నేతలు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే నేను కొట్లాడితేనే ఆ నిధులను కేసీఆర్ మంజూరు చేశారు. ఇంత కష్టపడ్డా...నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా ఇబ్బంది పెట్టారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులవల్లే కరీంనగర్ లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు నిన్నటి కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ మీటింగ్ తో అర్థమైంది అని అన్నారు.

# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

*(మొదటి పేజీ తరువాయి)*

మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛ నంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాల లో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణీత నమూనాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు.జనవరి 26న ఎంపిక చేసిన గ్రామా లలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. 4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తు లను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపీఓ, నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావ ణం లో జరగాల ని, 4 పథకాలకు సంబంధిం చి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్దిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. 4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సిఎస్ పేర్కొన్నారు.4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని , ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు.లి ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండల ప్రత్యేక అధికారులకు పలు సూచనలు చేశారు. 4 నూతన పథకాల లాంచింగ్ కు ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొ న్నారు.లినథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్‌లి తో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఉద్యోగులు లిభారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతీ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ నమోదు పెంపు, ఎథికల్ ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని, ఈ సంవత్సరం నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో వేడుకలు జరుగుతున్నాయని వివరించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పలు విద్యా సంస్థల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు కలెక్టర్, అదనపు కలెక్టర్ పంపిణీ చేశారు. వ్యాస రచన పోటీల్లో ఈ చైతన్య, కే నికిత, జీ హరిక, సీహెచ్ రోహిత్, సాయి కృష్ణ, కే రాం చరణ్, ఈ ప్రేమ్ కుమార్ విజేతలుగా నిలువగా, బహుమతులు అందజేసి, అభినంది ంచారు. ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న ఎలగందుల బుచ్చయ్య, రదేంశ్ భారతి, అలాగే ట్రాన్స్ జెండర్ కౌన్సిల్యనుకలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శాలువాతో సన్మానిం చారు. నూతనంగా ఓటరుగా నమోదు అయిన సుద్దాల హర్షవర్ధన్, సుంకనపల్లి స్వాతి, జక్కని ధనుష్, దూడం అఖిల, తోట ప్రసన్నాంభిక కు నూతన ఎపిక్ కార్డులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అందజేసి, అభినందించారు. కార్యక్రమాల్లో జడ్పీ సీఈవో వినోద్, ఎస్డీసీ, సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్ ఆయా శాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించారు. ముందుగా ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీలో ఎస్డీసీ, సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, తహసిల్దార్ ఉమారాణి, అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

*(మొదటి పేజీ తరువాయి)*

అన్నారు. రైతు భరోసా పథకం కింద రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ 12 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. భూమి లేని నిరుపేద కూలీలకు రూ 12వేలు ఇస్తామని చెప్పారు. గతంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని,ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో చేస్తామని అన్నారు. ఆనంతరం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, పి సి సి కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య, పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, చెదలు సత్య నారాయణ,వెగ్యారావు శ్రీహరి, గోపిడి ధనంజయ రెడ్డి, కల్లెడ గంగాధర్, పిడుగు తిరుపతి రెడ్డి, గడిల గంగ ప్రసాద్, ఆకుల సంతోష్, పులి హరి ప్రసాద్, వాకిటి రాజ రెడ్డి, గడ్డం స్వామి రెడ్డి, జవ్వాజి రవి, వర్దినేని లింగారావ్, న్యావనంది శేఖర్, ఆకుల శంకర్,ముదాం శేఖర్,పాల నవీన్, లోక నర్సా రెడ్డి,బజాజ్ మహేష్, ముద్ర కోల అనిల్,తుక్కన్నా, ప%శీ%జాల సత్యనారాయణ గౌడ్, దులూరి శ్రీధర్, మ్యాదర వేణి రాజు,రెహాన్ తదితరులు ఉన్నారు.

# అవినీతి తిమింగలం బిఆర్ఎస్ వీడడంతో...
## పార్టీకి పట్టిన శని వదిలిపోయింది

- గంగుల కమలాకర్ పై ఆరోపణలు చేసిన నీ నాలుకను కోస్తాం
- అవినీతికి కేరాఫ్ అడ్రస్ సునీల్ రావు
- బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అవినీతి తిమింగలం బిఆర్ఎస్ వీడడంతో... పార్టీకి పట్టిన శని వదిలిపోయింది అని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు.కరీంనగర్ మేయర్ సునీల్ రావు బిజెపిలోకి వెళ్ళిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సునీల్ రావు బీజేపీలోకి వెళ్తున్నాడు అని మేము 5 నెలల కిందనే చెప్పాం, ఆయనది ద్రోహం... రాజకీయ వ్యభిచారం... వెన్నుపోటు.. అవినీతిమయమైన చరిత్ర, అధికార పార్టీలో ఉండాలన్నదే ఆయన తపన, తనను నమ్మిన మనిషిని వెన్నుపోటు పొడవడం ఆయన నైజం అని అన్నారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే గంగుల సహకారంతో... బిఆర్ఎస్ అత్యధిక సీట్లు సాధిస్తే దొడ్డి దారిన మేయరైన చరిత్ర అతనిది అని అన్నారు.ఐదు సంవత్సరాలుగా మంచివాడిగా నటించి ఇప్పుడు నమ్మిన వారిని మోసం చేశావు.అధికారయావతోనే ఇప్పుడు బిజెపి కండువా కప్పుకున్నావు, నిన్ను మేయర్ గా బోయినపల్లి వినోద్ కుమార్ చేస్తే... ఐదు సంవత్సరాలు నీకు ఎమ్మెల్యే గంగుల సహాయ సహకారాలు అందించారు. బోయినపల్లి వినోద్ కుమార్ గంగుల కమలాకర్ల దయాదాక్షిణ్యాలతో మేయర్ అయి... కరీంనగర్ను అభివృద్ధి చేశానని చెప్పిన నువ్వు ఇప్పుడు మాట మార్చడం విచిత్రంగా ఉంది అని అన్నారు.పార్టీ మారడం నీ వ్యక్తిగతం... నీవు పార్టీ మారడాన్ని మేము తప్పు పట్టడం లేదు... కానీ బిజెపిలోకి వెళ్తూ... ఓటమి ఎరగని గంగుల కమలాకర్ పై అనవసరమైన ఆరోపణలు చేసిన నీ నాలుకను కోస్తాం అని హెచ్చరించారు. నిన్ను నమ్మిన జగపతిరావు ఎమ్మెస్సార్ జీవన్ రెడ్డి శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్లను వెన్నుపోటు పొడిచిన దౌర్భాగ్యుడివి నువ్వు.. కరీంనగర్ మేయర్ గా కోట్లాది రూపాయలు సంపాదించి అవినీతికి కేరాఫ్ అడ్రస్గా నిలిచావు అని అన్నారు.గంగులను తిడితే లీడర్ అయితాం అనుకోవడం నీ పొరపాటు...సునీల్ రావు... గంగుల కాలి గోటికి కూడా నువ్వు సరిపోవు అని అన్నారు.కలెక్షన్ బాయ్స్ ని పెట్టుకుని... కాంట్రాక్టర్... బిల్డర్... రియల్ ఎస్టేట్ ఎవరిని వదలకుండా దోచుకున్న చరిత్రనీది.. నువ్వు చేసినఅవినీతిలో ఎవరికీ భాగస్వామ్యం లేదు... ఒక నీకే ఉంది అని అన్నారు. నువ్వు బుద్ధిహీనుడివి.... నీకు ప్రజలు తగిన శాస్తి చేస్తారు. బండి నువ్వు జాగ్రత్త... ఇంతమందిని మోసం చేసిన ఈయన రేపు నిన్ను కూడా మోసం చేస్తాడు అని అన్నారు.ఈ ప్రెస్ మీట్ లో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కోఆప్షన్ మెంబర్లు,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల



# అభివృద్ధిలో అగ్రగామి సిరిసిల్ల మున్సిపాలిటీ

**- నేటితో ముగిసిన పాలకవర్గ పదవీకాలం - సిరిసిల్ల మున్సిపల్ చరిత్రలోనే అత్యధిక అభివృద్ధి పనులు**
**- నాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ అండతో మున్సిపాలిటీకి అత్యధిక నిధులు**
**- స్వచ్ఛ సర్వేక్షన్‌లో జాతీయస్థాయి అవార్డులు - కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు**
**- మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణకే దిక్సూచి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

అభివృద్ధిలో సరికొత్త అధ్యాయం సృష్టించిన సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం నేటితో ముగిసింది.తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పట్టణాలలో ఒకటైన సిరిసిల్ల, తన అభివృద్ధితో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచింది. సిరిసిల్ల మునిసిపాలిటీ చరిత్రలోనే కనీవినీ ఎరుగని అభివృద్ధి పనులను ఈ పాలకవర్గం హయాంలో చేపట్టారు. ప్రస్తుత పాలకవర్గ హయాంలో చేపట్టిన ఎన్నో కార్యక్రమాలు సిరిసిల్ల పట్టణాన్ని మరింత సుందరంగా, ప్రజాకర్షక పట్టణంగా నిలిపాయి.గత 5 సంవత్సరాలలో పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఈ పాలకవర్గం, ప్రజల మదిలో చెరగని ముద్ర వేసింది.

**- మునిసిపల్ చరిత్రలోనే అత్యధిక అభివృద్ధి పనులు**

1987లో సిరిసిల్ల మున్సిపల్‌గా ఏర్పడినప్పటి నుండి అత్యధిక నిధులు అభివృద్ధికి ఖర్చు చేసిన పాలకవర్గం ప్రస్తుత పాలకవర్గమే. వందల కోట్ల రూపాయలతో సిరిసిల్ల పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి జరిగింది. అభివృద్ధి పనుల విషయంలో రాష్ట్రంలో మరే మున్సిపాలిటీ కూడా సిరిసిల్లకు సాటి రాదంటే అతిశయోక్తి కాదు. రాష్ట్రంలో మున్సిపల్ కు సంబంధించి ఎటువంటి కొత్త ప్రణాళికలు చేపట్టాలన్న సిరిసిల్ల మున్సిపాలిటీ నుండే ప్రారంభమయ్యేవి.

**- కేటీఆర్ అండతో సిరిసిల్లకు నిధుల వరద**

సాక్షాత్తు నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి





కొడుకు,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సిరిసిల్ల ఎమ్మెల్యే గా ఉండడం పట్టణానికి కలిసి వచ్చిందని చెప్పొచ్చు. రాష్ట్రంలో నెంబర్ టూగా ఉండడంతోపాటు స్వయాన మున్సిపల్ శాఖ మంత్రి కూడా అయిన కేటీఆర్ తన సొంత నియోజకవర్గంలో ఉన్న సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి ఎప్పటికప్పుడు నిధులు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో సిరిసిల్ల మున్సిపాలిటీని ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. ప్రధాన రహదారుల అభివృద్ధి,సుందరీ కరణ విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. మహానగరాలకు దీటుగా పట్టణంలో పార్కులను నిర్మించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో సిసి రోడ్లను నిర్మించారు. ప్రధాన రహదారుల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు అన్ని వార్డులలోని ముఖ్య కూడళ్లలో కూడా సెంట్రల్ లైటింగ్ వీధి దీపాలు ఏర్పాటు చేశారు.

**- మహనీయుల విగ్రహాలు, కూడళ్ల సుందరీకరణ**

సిరిసిల్ల పట్టణంలోని ప్రధాన రహదారుల కూడల్లులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కోట్లాది రూపాయలతో ఫౌంటెంట్లు ఏర్పాటు చేశారు. భావితరాలకు స్పూర్తినిచ్చే మహనీయుల విగ్రహాలను కొత్తగా ఏర్పాటు చేయడంతో పాటు, పాత విగ్రహాలను మార్చి కొత్తవి అమర్చారు. పట్టణంలోని గాంధీ, అంబేద్కర్ విగ్రహాలను నూతనంగా ఏర్పాటు చేయడంతో పాటు కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ, సర్వాయి పాపన్న ఇలాంటి మహనీయుల విగ్రహాలను కొత్తగా ఏర్పాటు చేశారు. మానేరు నది తీరాన బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయడంతో పాటు హైదరాబాదులో మాత్రమే ఉన్న మ్యూజి కల్ ఫౌంటెన్ కూడా ఏర్పాటు చేశారు. మరోవైపు కొత్త చెరువును అందమైన పార్కుతో కూడిన ఆహ్లాదకర ప్రదేశంగా రూపొందించారు.

**- స్వచ్ఛ సర్వేక్షన్ లో జాతీయస్థాయి అవార్డులు**

పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణలో సిరిసిల్ల మున్సిపాలిటీ అనేక అవార్డులు అందుకుంది. కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులను అందుకోవడం ద్వారా సిరిసిల్ల మున్సిపాలిటీ పారిశుద్ధ్య నిర్వహణలో అగ్ర భాగాన నిలిచింది. సిరిసిల్ల పట్టణాన్ని చెత్త రహిత నగరంగా నిలపడమే కాకుండా పచ్చదనం పెంపొందించడంలో కూడా మున్సిపల్ పాలకవర్గం కృషి చేసింది. హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో మొక్కలను పెంపొందించి సంరక్షించింది.

**- మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణకే దిక్సూచి**

ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో సిరిసిల్ల మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచిగా నిలిచింది. ప్రజలకు మెరుగైన త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి నల్లాలు ఏర్పాటు చేసింది. మెరుగైన సిసి రోడ్లు,మురుగు కాలువలు, చెత్త సేకరణ వ్యవస్థ లాంటి మౌలిక సదుపాయాలు నూటికి నూరు శాతం ఏర్పాటు చేయడంలో సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గం సఫలీకృతమైంది. ప్రజా సంక్షేమం లోనూ పాలకవర్గం మెరుగైన పనితీరు కనబ రిచింది. పట్టణంలో అర్హులైన అందరికీ పెన్షన్ ఇప్పించడంలోనూ, ప్రభుత్వ పథకాలను అందజేయడంలోనూ పాలకవర్గ సభ్యులు శక్తి వంచన లేకుండా కృషి చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన అందరికీ ఇప్పించడంలో సఫలీకృతమయ్యారు.



## -కేటీఆర్ నేతృత్వంలో సిరిసిల్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసాం



**- మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక శాసనసభ్యుడు, మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అండదండలతో సిరిసిల్ల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం. నాతోపాటు సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి మునిసిపల్ పాలకవర్గ సభ్యులంతా కృషి చేశారు. ప్రజా అవసరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అందుకు అనుగుణంగా సిరిసిల్ల పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేశాం. సిరిసిల్ల మున్సిపల్ చరిత్రలోనే అత్యధిక నిధులతో పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం రావడం పట్ల గర్వపడుతున్నాను. మున్సిపల్ అభివృద్ధికి అహర్నిశలు తోడుంటూ, అవసరమైన నిధులను అందజేస్తూ, తమకు అన్ని విధాలుగా సహకరించిన స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బిఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు సిరిసిల్ల పట్టణం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రతినిధులుగా ముందుంటాం. అధికారం ఉన్నా, లేకపోయినా ప్రజలతో మమేకమవడానికి,సిరిసిల్ల అభివృద్ధికి కృషి చేస్తా.

## అభివృద్ధిలో భాగస్వామ్యం అవడం సంతోషంగా ఉంది



**- మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్**

అభివృద్ధి,సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గంలో భాగస్వామ్యం అవడం పట్ల సంతోషంగా ఉంది. సిరిసిల్ల మునిసిపల్ ఏర్పడ్డప్పటినుండి ఎప్పుడూ లేనంత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మా పాలకవర్గ హయాం లో చేపట్టడం పట్ల గర్వంగా ఉంది. అందరి సమిష్టి కృషితో సిరిసిల్ల పట్టణాన్ని అభివృద్ధిలోనూ, సంక్షేమంలోనూ ముందు వరుసలో నిలబెట్టాం. సిరిసిల్ల అభివృద్ధికి తమ వంతు సహాయాన్ని అందజేసిన స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ కు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

## మోడల్ స్కూల్ విద్యార్థులచే ఓటర్లకు ఓటింగ్ పై అవగాహన

**- ప్రిన్సిపాల్ రఘునాథ్**

**సూర్య బోయినపల్లి**




జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మోడల్ స్కూల్ విద్యార్థులచే ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రిన్సిపాల్ అరువ రఘునాథ్ తెలియజేశారు. బోయినపల్లి గ్రామంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్, వివి ప్యాట్, బ్యాలెట్ బాక్సులతో పాటు ఓటు వేసే విధానంపైన అవగాహన కల్పించేందుకు బోయినపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్లకార్డు, ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్, వి.వి ప్యాట్, బ్యాలెట్ బాక్సుల నమూనాలతో నిరక్ష్యరాస్యులకు, వృద్దులకు, భావి ఓటర్లకు, యువ ఓటర్లకు ఓటు వేసే విధానం ఓటు ప్రాధాన్యత గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘునాథ్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీలత, రాజేశ్వరి, కాసు శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**సూర్య గంభీరావుపేట**



గంజాయి అమ్ముతున్న వ్యక్తిని గంభీరావుపేట పోలీసులు శనివారం పట్టుకున్నారు.పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ ఎల్. శ్రీకాంత్ నిందితుడి వివరాలు వెల్లడించారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ముప్పిడి పల్లి గ్రామానికి చెందిన కల్లపల్లి శ్రీనివాస్ మహారాష్ట్రలో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుక్కొని వచ్చి అందులో కొంచెం తను తాగి మిగిలిన గంజాయిని అధిక ధరకు అమ్మడానికి వచ్చాడని నమ్మదగిన సమాచారం మేరకు గంభీరావుపేట మండలం నాగంపేట కమాన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి దగ్గర నుండి 110 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపించారు. మండలంలో ఎవరైనా గంజాయి సేవించిన అమ్మిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరించారు.

## రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈనెల 27న తెలంగాణ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట రెండవ ఏఎన్ఎంల సమస్యలపై ధర్నా నిర్వహించుటపై రాజన్న సిరిసిల్ల జిల్లా డీఎంహెచ్వోకు ఎఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ ఈనెల 27న తెలంగాణ మధ్య ఆరోగ్య శాఖ హైదరాబాద్ కార్యాలయం ఎదుట రెండవ ఏఎన్ఎంల సమస్యల ను పరిష్కరించాలంటూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. రెండవ ఏఎన్ఎంలు 18 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న వారిని GO.no.16లో చేర్చి బేషరతుగా రెగ్యులర్ చేయాలని,హైకోర్టు ఉత్తర్వ్యాల వల్ల పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయరాదని గత సంవత్సరం డిసెంబర్ 29న రాత పరీక్ష నిర్వహించారు. వయసు రీత్యా పరీక్షకు అర్హత లేకపోవడంచే వారు పరీక్ష రాయలేకపోయారని వారికి రాత పరీక్ష లేకుండా 100% జీతాన్ని ఇవ్వాలని,పోస్టుల సంఖ్య ను పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జవేణు,రెండవ ఏఎన్ఎం నాయకురాలు కె.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## యువతీ యువకులు ఓటు హక్కు కలిగి ఉండాలి

**సూర్య బోయినపల్లి**

మండల పరిషత్ కార్యాలయములో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భముగా ఎంపీడీవో భీమా జయశీల ఆధ్వర్యంలో తాసీల్దారు నారాయణరెడ్డి, ఏపీవో సబిత,ప్రభుత్వ పాటశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,ఈ-పంచాయతీ కంప్యుటర్ ఆపరేటర్స్ వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించరు. మంచి నాయకులకు ఎన్నుకోవడంలో ముఖ్య పాత్రగా నిలువాలని తెలిపినారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



# పూలే దంపతుల సేవలు చిరస్మరణీయం

**- డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

అంటరాని తనం,బడుగు,బలహీన వర్గాల హక్కుల సాధన, మహిలోద్ధరణ,విద్యను అందించేందుకు పూలే దంపతులు కృషి చిరస్మరణీయమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని పూలే పార్కులో మహాత్మా జ్యోతి రావు పూలే,సావిత్రీబాయి పూలే దంపతుల విగ్రహాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే చేయించి కులాల అభివృద్ధికి బాటలు వేసిందని, సావిత్రీబాయి జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా అధికారికంగా జరుపాలని ఉత్తర్వులు జారీచేశారన్నారు. మున్సిపల్



చైర్మన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ పూలే దంపతులు చేసిన పోరాటం,చూపించిన తెగువ స్ఫూర్తి దాయకమన్నారు. టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పూలే దంపతుల, వివేకానంద, పలు విగ్రహాల, దాత అయిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఆదర్శ ఎమ్మెల్యేగా కొనియాడారు. జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ,పూలే దంపతుల స్ఫూర్తితో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తామని బీసీ సంఘాల ప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కేంద్రంలో నేతాజీ,భారత మాత,సర్వేపల్లి రాధా కృష్ణ విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ వొద్ధి శ్రీలత,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానాల కిషన్,రాష్ట్ర కార్యదర్శులు ముసిపట్ల లక్ష్మీ నారాయణ,బండారి విజయ్, నాయకులు బి.నరేశ్,కొక్కు గంగాధర్,కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,మున్సిపల్ కౌన్సిలర్లు, ఉద్యోగ, ఉపాధ్యాయ, బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను పోషించని కొడుకులకు,కూతుర్లకు కౌన్సిలింగ్

**సూర్య, జగిత్యాల**

కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు,కూతుర్లకు,వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు ఆ కొడుకులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించి,తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని, మాయ మాటలతో, బెదిరింపులతో వారి



ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు. జిల్లా కేంద్రానికి చెందిన గొంటాల నారాయణ, శ్యామల అనే వృద్ధ తల్లిదండ్రులను ఆమె పెద్ద కుమారుడు,పెద్ద కోడలు,చిన్న కొడుకు,చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని,మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో అద్దెకు ఉంటున్న వృద్ధ తల్లిదండ్రులు పొద్దటి వీరయ్య, అనసూయలను జగిత్యాలలోనే చిరు వ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు,కోడళ్లు నిరాదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, జిల్లా కేంద్రానికే చెందిన ఆవాల కనకయ్య, కాంతమ్మల ను వారి ఇద్దరు కూతుళ్లకు సమానంగా ఆస్తులు పంచి ఇచ్చినప్పటికీ పోషించడం లేదనే కారణంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరిశెట్టి విశ్వనాథం,వెల్మల ప్రకాశ్ రావు,కరుణ తదితరులు ఆ కనికరం లేని కొడుకులు,కోడళ్లకు,కూతుర్లకు శనివారం కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని,లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవోకు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని స్టాంపు పేపర్ పై ఒప్పంద పత్రం రాసిచ్చారు.ఈ కౌన్సిలింగ్‌లో కొడుకులు,కోడళ్లు, కూతుర్లు, తల్లిదండ్రులు, వారి బంధువులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్సీకి వినతి పత్రం

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల శివారు లోని నివేదిత అనాథ ఆశ్రమం నుండి గుట్ట వెంకటేశ్వర స్వామి ద్వారా సాతారం, గుండంపల్లి శివారు దాకా రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామ నాయకులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ శివారు నుండి నాలుగు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డు ఉన్నందున వర్షాకాలంలో చాలా ఇబ్బందులు గురి అవుతున్నామని,బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని విన్నవించినట్లు తెలిపారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొమ్ముల ఆదిరెడ్డి,నల్ల గంగారెడ్డి, సామల్ల వేణు,మిట్టపల్లి రామిరెడ్డి, కోడిపెల్లి స్వామి రెడ్డి,కొక్కు రాజా రెడ్డి(బుల్లెట్), మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్,పుటుకం రాజారెడ్డి,గుజ్జుల నర్సారెడ్డి పాల్గొన్నారు.

## డా. సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**సూర్య జగిత్యాల**



తత్వవేత్త రాజకీయవేత్త మొదటి ఉప రాష్ట్రపతి ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని టీచర్స్ భవన్ ఆవర ణలో ఏర్పాటు చేయాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవిఎన్ రాజు, వి.జమున, రాష్ట్రకార్యదర్శి ప్రభాకర్, మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, జగిత్యాల రూరల్ మండల అధ్యక్ష కార్యదర్శులు విద్యాదేవి, పద్మ, హరీష్, ప్రవీణ్, తరుణ్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలు ముగింపు

**సూర్య జగిత్యాల**



పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ శనివారం ముగిశాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు పాల్గొని, ఫైనల్స్ మ్యాచ్ ప్రారంభించారు. పోటీల అనంతరం గెలుపొందిన విజేతలుగా జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు బహుమతులు ప్రధానం చేశారు. జిల్లాస్థాయి మొదటి స్థానంలో వెల్కటూర్ రెండవ స్థానంలో మల్లన్నపేట్ నిలిచాయి. జిల్లాస్థాయి కబడ్డీ విభాగంలో బీర్పూర్ మొదటి స్థానంలో పెగడపల్లి రెండో స్థానంలో నిలువగా మహిళల విభాగంలో కబడ్డీ మొదటి స్థానం తాటిపల్లి రెండో స్థానం జగిత్యాల నిలిచాయి. ఈ కార్యక్రమానికి, చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేష్, యువజన వాలంటరీ మారం గణేష్ ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో టీం మెంబెర్స్ లత, లహరి, శ్యామల, శ్రీకాంత్, వికాస్, సాయి పవన్, హరీష్, అరవింద్, శ్రీనాథ్, అబి, రాహుల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పది జి పి ఏ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకం

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల**

**సూర్య-కోరుట్ల**



పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 10 జిపిఏ సాధించినట్లయితే వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నట్లు కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శనివారం కోరుట్లలో విలీన గ్రామమైన ఏకీన్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సిలబస్ గురించి, అలాగే స్టడీ అవర్స్ గురించి ఎలా జరుగుతున్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పరీక్ష రాసేటప్పుడు భయం లేకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని సూచించారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు తన సొంతంగా ప్రత్యేక బహుమతులను ఇవ్వనున్నట్లు వారిని ప్రోత్సహించారు.ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేష్, కాశిరెడ్డి మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానఉపాధ్యాయులు మార్గం రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

## భార్య భర్త మధ్య గొడవలు

**- బామ్మర్దులపై బావ కత్తులతో దాడి**

**సూర్యమల్యాల**

భార్య భర్త మధ్య గొడవల పంచాయతీలతో ఆగకుండా కత్తులతో దాడి చేసిన ఘటన ముత్యంపేట గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ముత్యంపేటకు చెందిన చంద్రశేఖర్ నవ్య ఇరువురికి 2021లో వివాహం జరిగింది. వారి వైవాహిక జీవితం సంవత్సరం సాఫీగా జరిగిన తరచు గొడవలు కావడంతో పంచాయతీలు జరుగుతూ జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో వరకట్నం కేసు నమోదు అయ్యింది. మరోమారు పంచాయతీ ఉండగా అమ్మాయి తండ్రి ఇద్దరు అన్నదమ్ములు చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి తమ ఇంటికి రావాలని కోరడంతో కొందరు వ్యక్తులతో చంద్రశేఖర్ అమ్మాయి అన్నదమ్ములపై కత్తులతో దాడి చేసినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పై దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- తహసిల్దార్ జమీర్**

**సూర్య సారంగపూర్**



ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విధిగా ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని సారంగాపూర్ తహసిల్దార్ జమీర్ అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద జూనియర్ కళాశాల విద్యార్థులుతో మానవహారం నిర్వహించి కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు ప్రతిజ్ఞ చేయించారు. బస్టాండ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ విద్యార్థులచే నిర్వహించి స్లొగన్స్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జమీర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు బిఎల్వో వద్ద తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, గిర్దవర్ వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంద్ర రామచంద్రారెడ్డి, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది మల్లేష్,రాజేష్, రవి,రజిత, కళావతి, రాజేశ్వరి బూత్ లెవెల్ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శతాధిక వృధురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రులు

**సూర్య-కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన హొటల్ గంగమ్మ అనే శతాధిక వృద్ధురాలు ఈ మధ్య మృతిచెందగా మృతి చెందిన కుటుంబాన్ని మాజీ మంత్రివర్యులు సుద్దాల దేవయ్య, గుడిసెల రాజేశం గౌడ్,రాత్రి కల్లూరు గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులు పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య వారితో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు అంజయ్య, సంజీవ్, రవీందర్, లను. పరామర్శించారు.వారి తోపాటు అందే శ్రీహరి, దశరథం, శ్రీకాంత్, బాలకృష్ణ, నరేష్, నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

**- అదనపు కలెక్టర్ డి. వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ



చేయించారు. ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మన దేశంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని, ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని, ఎవరు భయపడకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. 2025వ సంవత్సరం నథింగ్ లైక్ ఓటింగ్ ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్‌తో ఓటరు దినోత్సవం జరుగుతుందని, మనమంతా ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని, మన సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు.అనంతరం అదనపు కలెక్టర్ జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువతను ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని కలెక్టర్ అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వజ్రాయుధం లాంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**- డిటి గర్రెపల్లి శంకర్, ఎంఈఓ ఎస్ మహేష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఒక వజ్రాయుధం లాంటిదని ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కాల్వశ్రీరాంపూర్ డిప్యూటీ తహసీల్దార్ గర్రెపెల్లి శంకర్, మండల విద్యాధికారి ఎస్ మహేష్ అన్నారు. జాతీయ ఓటు హక్కు దినోత్సవ సందర్భంగా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. అనంతరం ఓటర్ ప్రతిజ్ఞ చేయించి



ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అనంతరం సీనియర్ ఓటర్లను శాలువలతో సన్మానించి పండ్లు అందజేశారు.ఓటు నమోదు ప్రక్రియలో గ్రామంలో పని చేసిన బిఎల్ఓలకు ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ తాహసిల్దార్ శంకర్, ఎంఈఓ ఎస్ మహేష్‌లు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు అర్హులని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకువలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువ చాలా గొప్పదని, దానివల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. మన పిల్లలు, దేశ భవిష్యత్తు నిర్ణయించే వెసలుబాటు ఓటు ద్వారా లభించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు అజీమ్, రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ నిహారిక, రెవెన్యూ సిబ్బంది రాజు, అన్వర్, శ్రీనివాస్,సురేష్,బి ఎల్ వో లు, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో అమూల్యమైనది ఓటు హక్కు

**సూర్య మంథని**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అమూల్యమైనదని మంథని ఆర్డిఓ సురేష్ పేర్కొన్నారు. శనివారం మంథని పట్టణంలోని తెలంగాణ సాంఘిక




సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)యందు ప్రిన్సిపల్ శ్రీనాథ్ అధ్యక్షతన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ఓటు హక్కును అందరూ బాధ్యతాయుతంగా వినియోగించు కోవాలని ఆయన సూచించారు. ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా ప్రశాంతమైన వాతావరణంలో అధికార మార్పిడి జరుగుతుందని అయన వివరించారు. 2011 నుండి జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు నిర్వహించ బడుతున్నట్లు ఆయన గుర్తు చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశాంస పత్రాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని తాసిల్దార్ రాజయ్య, డిప్యూటీ తాసిల్దార్ గిరి, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ రాంబాబు, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, గురుకుల పాఠశాల, కళాశాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోతి దాడిలో తీవ్ర గాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శ్రీనివాస్ పై శనివారం కోతి దాడి చేసింది. ఇంటి ముందు నిలబడి ఉండగా, అకస్మాత్తుగా కోతి దాడి చేసింది. దీంతో కాలుకు తీవ్రంగా గాయపడ్డారు. సింగరేణి ఆస్పత్రిలో చికిత్స పొందారు.



## ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

**- తహసీల్దార్ వాసంతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి ఉద్యోగి బాధ్యతగా విధులు నిర్వహించాలని కమాన్ పూర్ తహసీల్దార్ ముస్త్యాల వాసంతి



అన్నారు. శనివారం తహసీల్ కార్యాలయంలో రొంపి కుంట అంగన్వాడి టీచర్ గుమ్మడి శారదకు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆమె విధులతో పాటు ఇతరత్న కార్యక్రమాలైనా అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు రొంపికుంటలో నిర్వహించి గెలుపొందిన వారికి తహసీల్దార్ వాసంతి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అలాగే జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా బి ఎల్ ఓగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ప్రతి ఉద్యోగి విధుల పట్ల చురుకుదనం చూయించాలని పేర్కొన్నారు. శారదకు ప్రశంసా పత్రం రావడం పట్ల పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సతీష్, గిర్ధవర్ స్రవంతి, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ దత్తుకు ఉత్తమ ఎలక్ట్రోరోల్ అవార్డు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆసిఫాబాద్ జిల్లా కేరిమేరి మండల తహసీల్దార్ బీరుకూర్ దత్తు ప్రసాద్ రావుకు ఉత్తమ ఎలక్ట్రోరోల్ అవార్డు దక్కింది. ఈ మేరకు శనివారం ఆసిఫాబాద్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ దీపక్ తివారిలు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారు ఇచ్చిన అవార్డును ఆయనకు అందజేశారు. 2024-25 వ సంవత్సరానికి మండలం లో తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన విధులు, ఓటరు నమోదు ఇతర కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నందుకు నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ఈ అవార్డుతో పాటు ప్రశాంత పత్రం అందించారు. ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలి

**- అదనపు కలెక్టర్ డి. వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో ఆర్.టి.ఓ టి.రంగా రావుతో కలిసి పాల్గొన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాలకు సంబంధించి సుప్రీంకోర్టు నుంచి కూడా మార్గదర్శకాలు ఉన్నాయని, ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ ధరించడం, కార్లలో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పట్ల ప్రజల నిర్లక్ష్య ధోరణి వీడాలని అన్నారు.రోడ్డుపై ప్రమాదాలు క్షణకాలంలో జరుగుతాయని, వీటలో చనిపోయే వారిలో 75 శాతం పైగా కుటుంబ పోషకులే ఉంటున్నారని, మన నిర్లక్ష్యం వల్ల మన కుటుంబాలు నష్టపోతున్నారని, ప్రతి ఒక్కరు రొడ్డు భద్రతా ప్రమాణాల పాటించాలని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ అధికారులు సిబ్బందిచే రోడ్డు భద్రత ప్రమాణాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.మధు, సంబంధిత ఆర్.టి.ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్‌లో వైద్య విద్యార్థులు సర్వే

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలో గోదావరిఖని సింగరేణి మెడికల్ కాలేజీ విద్యార్థులు ఇంటింటా సర్వే నిర్వహించారు. దత్తత గ్రామాల్లో భాగం



గా ప్రతి ఇంటికి తిరుగుతూ దత్తత తీసుకున్న ఇండ్లలో వారి వివరాలను సేకరించారు. రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్ ఆదేశాల మేరకు కుటుంబ దత్తత కార్యక్రమాన్ని నిర్వహించారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం సమాజంలో ఎన్ని రకాల కుటుంబాలు ఉన్నాయని వారి వార్షికాదాయం వారి యొక్క పిల్లల సంఖ్య వారి యొక్క జీవన స్థితిగతులను తెలుసుకొని పొందుపరిచారు. ఆరోగ్య అలవాట్లు మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా వైద్య సమస్య ఉన్నచో సంప్రదించాలని వైద్య విద్యార్థులు కోరారు. నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కావ్య, ఈ.రవీందర్, ఆరోగ్య పర్యవేక్షకులు టి.నాగరాజు, కమాన్ పూర్ డాక్టర్ సల్మా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ ప్రవేశ శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆర్మీ ప్రవేశ పరీక్షలకు శిక్షణ కోసం ఆసక్తి గలవారు ఫిబ్రవరి 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.ఫిబ్రవరి నెలలో వెలువడే ఆర్మీ నోటిఫికేషన్‌ను పురస్కరించుకుని స్థానిక యువతకు ఆర్మీలో ఉద్యోగం సాధించడానికి శిక్షణ నిమిత్తం అభ్యర్థులకు ఉచిత వసతితో కూడిన శిక్షణను అందిస్తున్నామని, ఈ గొప్ప అవకాశాన్ని పెద్దపల్లి జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఆర్మీ ప్రవేశ ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను జనవరి 26వ నుండి ఫిబ్రవరి 10 వరకు స్వీకరించడం జరుగుతుందని, పదవ తరగతి, ఆపై చదివిన 17 1/2 నుండి 21 సంవత్సరాలలోపు వారు(20-Feb-2004 నుండి 20-Aug-2007 మధ్య జన్మించిన) పెద్దపల్లి జిల్లాకు చెందిన వారిని అర్హులుగా నిర్ణయించడం జరిగిందని అన్నారు.ఉచిత శిక్షణ సంబంధించి మరిన్ని వివరాలకై గ్రామ పంచాయితీ సెక్రటరీ లేదా సంబంధిత మండల పోలీస్ ఎస్.ఐ ను సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 83094 35264,8333044460,9573688952 నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఓటరు ప్రతిజ్ఞ

**సూర్య మంథని**

జాతీయ ఓటర్స్ డే సందర్భంగా మంథని మున్సిపల్ కార్యాలయం లో ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి



ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, గుండా విజయలక్ష్మి పాపారావు, కౌన్సిలర్స్ ఆరెపల్లి కుమార్, నక్క నాగేంద్ర శంకర్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కక్షసాధింపు రాజకీయాలు మానుకోవాలి

## - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ధర్మపురి ఎంఎల్ఏ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కక్షసాధింపు రాజకీయాలు మానుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో తారక్ హోటల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రెస్ మీట్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రంలో అనేక వ్యవస్థల పైన నాయకుల పైన చివరికి ప్రజల పైన రైతుల పైన కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తోంది అని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక కొత్త సంస్కృతిని రాష్ట్రంలో చూస్తున్నాం, హైడ్రా వచ్చిన తర్వాత వాళ్లకు కాంగ్రెస్ పార్టీ కి ఇష్టం ఉన్నవారిపై కాకుండా వ్యతిరేకంగా ఉన్న వారిపైన చర్యలు చేసుకోవడం జరుగుతుంది అని అన్నారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరైనా సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే క్షణమే అక్కడున్న ఎస్సై ఫోన్ చేసి ఆ పోస్ట్ ఎందుకు పెట్టినావు అని బెదిరించి స్టేషన్ కు పిలిపించడం, అదే విధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలతో ఎన్నుకోబడిన వారు కూడా ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలపై మాట్లాడితే కూడా వారిపై బలవంతంగా కేసులు పెట్టి జైల్లో కు పంపి ఒక భయానకమైన వాతావరణాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సొసైటీల బ్రహ్మాండం నడుస్తున్నాయి దీనికి కారణం గత ప్రభుత్వం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే,ఈ సొసైటీల ప్రభుత్వ కనుసన్నల్లో నడుస్తాయి తప్ప వాటిపై ఎలాంటి అజమాయిషీ ఉండదు..ఈరోజు కొత్తగా



ఎన్నడూ లేని విధంగా మీ జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో ఆరు సొసైటీల మీద కక్ష సాదింపు ధోరణితో ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి బలంగా పనిచేసినటువంటి నేపంతో అధికారంలోకి రాగానే నాయకులపై కేసులు పెడతాం, ఆనించి వేస్తాం అనడం సరికాదు అని అన్నారు.ఇందులో భాగంగానే భాగంగానే ఆరు సొసైటి మల మీద ధర్మపురి ఎమ్మెల్యే విప్ లక్ష్మణ్ కుమార్ స్వయంగా వారి లెటర్ రాసి ఎంక్వయిరీ చేయమని చెప్పి చెప్పడం జరిగింది.షోకాజ్ నోటీసులు ఇవ్వడం ద్వారా ఏమైంది, ఎక్కడ అవినీతి జరిగింది అవినీతి లేదు పాడు లేదు, హైకోర్టు మొట్టికాయలు వేసింది, షోకాసు ఇచ్చే అధికారం మీకు లేదు ఇది రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నది ఇది ఎమ్మెల్యే గారి లెటర్ ద్వారా గవర్నమెంట్ లో ఉన్న పెద్దల ద్వారా జరిగిందని గౌరవ హైకోర్టు రెండు, మూడు సందర్భంలో ధర్మపురి ఎమ్మెల్యే పేరు పెట్టి హైకోర్టు ఏకంగా తీర్పు ఇవ్వడం జరిగింది.ఈ కక్షపూరిత ధోరణి సరికాదు బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల అధికారంలో ఉన్నది ప్రజలకు మేలు చేసినమా మా ప్రభుత్వం ద్వారా అభివృద్ధి గొప్ప జరిగింది, మీ ప్రభుత్వం లో అంతకంటే గొప్ప చేసి చూపించండి తప్ప ఇతర పార్టీలలో పనిచేసినటువంటి వారిని అణిచివేస్తాం, పోలీసు వ్యవస్థ చేతిలో ఉందని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిస్తాం, ఒక భయభ్రాంతులకు గురి చేస్తాం, ఈ ప్రభుత్వం లో ఎవ్వరు కూడా మాట్లాడనేటువంటి పరిస్థితి.రాజకీయాల్లో ఎటువంటి సందర్భాలు ఎన్నడూ చూడలేదు, ఎక్కడైనా ఇబ్బంది జరిగితే మ పత్రిక ముఖం కావచ్చు అధికారుల ద్వారా కావచ్చు పోలీస్ ద్వారా కావచ్చు చెప్పుకునే స్వేచ్ఛ ఉండే, ఆ స్వేచ్ఛ లేనటువంటి పరిస్థితి ఇవ్వాల కనిపిస్తుంది అని అన్నారు.ఇప్పటికైనా ఇలాంటి తప్పులు ఆలోచన మానుకొని ప్రజాక్షేత్రంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం కోసం ప్రయత్నించాలని కోరుతున్నాం. హైకోర్టు ఇచ్చిన టువంటి తీర్పును స్వాగతిస్తున్నాం.ఎప్పుడైతే అధికారపక్షంలో ఉన్న వాళ్లు ఈ చట్టాలను అధిక్రమించి పోలీసులను వెచ్చించి ఎప్పుడైతే ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కాలని ప్రయత్నిస్తారో అటువంటి సమయంలో కోర్టులు ఇలాంటి తీర్పు ఇవ్వడం గొప్ప విషయం అందుకే కోర్టు ఇచ్చిన స్వాగతిస్తూ ఇలాంటి దుర్మార్గమైన వ్యవహారం కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు కావచ్చు, ధర్మపురి ఎమ్మెల్యే కావచ్చు, ఇక్కడ కూడా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి స్థాయిలో ఉన్నటువంటి కావచ్చు చేయకూడదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్, పెద్దపల్లి మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ , గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, పెగడపల్లి సింగిల్ ఉండ చైర్మన్ ఓరు గంటి రమణారావు, మేడారం పిఎసిఎస్ చైర్మన్ బలరాం రెడ్డి, ప్రసాద్, మహేష్ పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న రామగుండం బల్దియా పాలకవర్గం పదవీకాలం

## - ఐదేళ్లలో రూ.345.26 కోట్లతో అభివృద్ధి పనులు - నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్

సూర్య-గోదావరిఖని

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల పాలక వర్గాల గడువు జనవరి 26తో ముగుస్తున్న నేపథ్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవీకాలం కూడా ఆదివారంతో ముగుస్తుంది. ఈ మేరకు శనివారం రామగుండం బల్దియా కౌన్సిల్ సమావేశ మందిరంలో 16వ సాధారణ సమావేశం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020–25 ఐదేళ్ల కాలంలో వివిధ పథకాల కింద దాదాపు రూ.345.26 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. ఇందులో ప్రధానంగా రూ.111.20 కోట్లతో భీముని పట్నం, సిఎస్పీ కాలనీ, విఠల్ నగర్ లో వాటర్ ట్యాంకులు, 177 కిలో మీటర్ల పైప్ లైన్ లు వేసి పాత 20 వేల నల్లా కనెక్షన్లకు అదనంగా మరో 20 వేల కొత్త కనెక్షన్లు, రూ.5 కోట్లతో మున్సిపల్ ఆఫీస్ నుండి ఫైవింక్లయిన్ వరకు వంద ఫీట్ల రోడ్డు, ఇందిరానగర్ నుండి గౌతమి నగర్ రోడ్డు, ఆర్ఎఫ్ సిఎల్ నుండి ఎఫ్.సి.ఐ క్రాస్ రోడ్డు వరకు రోడ్డు, మీడియన్ లైటింగ్, రూ.250.00 లక్షలతో గౌతమి నగర్, దుర్గా నగర్, ఇందిరమ్మ కాలనీ లలో పార్కులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రాజేష్ టాకీస్, ప్రధాన చౌరస్తా, ఫైవింక్లయిన్ చౌరస్తా, తిలక్ నగర్, రమేష్ నగర్ జంక్షన్ ల అభివృద్ధి, సానిటేషన్ లో సైకిల్ రిక్షాల స్థానంలో ఆటో ట్రాలీ లు, పెద్ద పెద్ద సిటీలలో ఉండే స్వీపింగ్ వెహికిల్, యుజిడి క్లీనర్ లు, సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్ కోసం యంత్రాలు తెప్పించినట్లు చెప్పారు. డ్రై రీసోర్స్ సెంటర్స్ ఏర్పాటు, మల్యాపూర్ దగ్గర రూ.3.80 కోట్లతో ఎఫ్.ఎస్.టి.పి, రామగుండం ఎస్.టి.పి, రెండు బస్తీ ధవాఖానా లు, రెండు క్రీడా ప్రాంగణాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో నైట్ షెల్టర్, గ్రీన్ బడ్జెట్ కింద 10 శాతం నిధులు కేటాయించి నగరంలో పచ్చదనం అంతకు ముందు పది వేలు ఉండగా మరో పది వేల కొత్త ఎల్ఇడి వీధి దీపాలు, శ్మశాన వాటికల అభివృద్ధి, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేసినట్లు చెప్పుకొ




చ్చారు. అంతేకాకుండా నగరానికి అమృత్ 2.0 నిధులు రూ.255.82 కోట్లు త్వరలో విడుదల కావడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి మార్గం సుగమం చేయడం జరిగిందని చెప్పారు. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఐదేళ్లపాటు రామగుండం నగర ప్రజలకు సేవలు అందించిన కార్పొరేటర్ల కు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండంలో మార్పు మొదలైందని, రాబోయే రోజుల్లో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్.సి.ఎల్, మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో రామగుండానికి పూర్వ వైభవం తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఆదివారంతో కౌన్సిల్ పదవీకాలం ముగిస్తుండడంతో పలువురు కార్పొరేటర్లు భావోద్వేగానికి గురికాగా, ఐదవ డివిజన్ కార్పొరేటర్ కల్వచర్ల కృష్ణవేణి కన్నీరు పెట్టుకుంది. ఇంకా ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బల్దియా కమిషనర్ జె.అరుణశ్రీతో పాటు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సింగరేణి, ఎన్టీపీసీ,ఆర్.ఎఫ్.సి.ఎల్ అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి భీమా పరిహారం చెల్లింపు

సూర్య, హుజురాబాద్



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హుజురాబాద్ పట్టణంలోని మాధవ పురుషుల పొదుపు సంఘం సభ్యుని నల్లగోని రవి కుటుంబానికి అబ్బాయి నిది, భీమా పరిహారం డబ్బులు శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం అధ్యక్షుడు తొర్రి రవి, పాలకవర్గ సభ్యులు పసుల స్వామి, దండగుడు అశోక్, మామునూరు ప్రవీణ్, తాండవరం విష్ణుమూర్తి,పుల్లూరు యాదగిరి, గణకులు ప్రతాప మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సి హెచ్ సి ని సందర్శించిన కేంద్ర బృందం

సూర్య గంభీరావుపేట



గంభీరావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్ర బృందం శనివారం సందర్శించింది. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు రికార్డులను పాపులేషన్ రీసెర్చ్ బృందం తనిఖీ చేసింది. కేంద్ర బృందం వైద్యులు ప్రాన్సిస్ జేవియర్ డాంగ్ సిహెచ్సి సూపరిండెంట్ డాక్టర్ సృజన్, ఆర్ ఎం ఓ సింధుజ, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ సారానాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల మహాసభను జయప్రదం చేయండి

సూర్య, హుజురాబాద్



తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల కార్మికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28న మంగళవారం హైదరాబాద్‌లో జరిగే 11వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని రిటైర్డ్ ఉద్యోగులు అన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ లో శనివారం మహాసభ కరపత్రంను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం కోసం ఈ సభ ఏర్పాటు చేసినట్లు, సమస్యల సాధన కోసం అందరూ ఐక్యంగా పోరాటం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. అధిక సంఖ్యలో రిటైర్డ్ కార్మికులు పాల్గొని సభను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తవుటం సంపత్ కుమార్, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, పేరాల లక్ష్మణ్ రావు, గూడూరు మల్లారెడ్డి, నర్సయ్య, లింగయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

సూర్య ధర్మారం

ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో సుంకరి పోచయ్య తన కుటుంబంతో నివసిస్తున్న గుడిసె ఈ రోజు అందాద 9గంటల ప్రాంతంలో ఎవరు లేని సమయంలో విద్యుత్ షాట్ సర్క్యూట్ తో కాలి పోయింది.అందాద ఒక లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు వారు తెలిపారు.ప్రభుత్వం మా కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా మైంటేనన్స్

సూర్య కరీంనగర్ టౌన్



కరీంనగర్ టౌన్–1 సబ్ డివిజన్ పరిధిలో టౌన్ –3 సెక్షన్ లో 33/11కేవీ బ్యాంక్ కాలనీ సబ్ స్టేషన్‌లో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా మైంటేనన్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం పర్యవేక్షక ఇంజినీర్ మేక రమేష్ బాబు, డిఇ.జంపాల రాజం పర్యవేక్షించారు.5 ఫీడరలకు రేకుర్తి, వావిలాలపల్లి, అంబేద్కర్ నగర్ సబ్ స్టేషన్ ల నుండి ప్రత్యామ్నాయంగా సప్లై ఆరేంజ్ చేసుకొని విద్యుత్ అంతరాయం లేకుండా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏడిఇ టౌన్ –1 పంజాల, శ్రీనివాస్ గౌడ్, ఏఈ టౌన్ –3 వెంకట రమణయ్య, సబ్ ఇంజినీర్ రేకుల రాజు, సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ పాలక వర్గానికి వీడ్కోలు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ మున్సిపల్ పాలక వర్గ పదవి కాలం పూర్తి కావడంతో శనివారం మున్సి పల్ కార్యాలయ సమావేశ మందిరంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సమావేశం పురపాలక చైర్ పర్సన్ గందె రాధిక అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు తమ పదవికాలంలో చేసిన వివిధ పనుల గురించి వివరించడమే కాకుండా తమకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు తీతంగా ఎమ్మెల్యేగా పాడి కౌశిక్ రెడ్డి తమ వార్డు అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం పట్ల పలువురు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్రం నిధులతోనే గ్రామాలలో అభివృద్ధి పనులు

సూర్య గంగాధర



గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కేంద్రం నిధులతోనే జరుగుతుందని చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రవణ్ కుమార్ అన్నారు.గంగాధర మండలానికి ఒక కోటి.55 లక్షల కేంద్ర నిధులను మంజూరు చేసినందుకు గ్రామీణ సడక్ యోజన పథకం కింద మండలంలోని మంగపేట 2 కిలోమీటర్లు, చర్లపల్లి (R)2 కిలోమీటర్ల సడక్ యోజన పథకం కింద రోడ్లను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మంజూరు చేయించారన్నారు. ఇందుకు గాను బిజెపి పార్టీ గంగాధర మండల శాఖ తరపున ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల సహాయంతోనే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.

# నిరుపేద పట్టభద్రులకు సంక్షేమ నిధి

## - విద్యారంగంలో నూతన ప్రమాణాలకై కృషిచేస్తా - ప్రైవేటు యాజమాన్యాల సమస్యలు పరిష్కరిస్తా - పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరుపేద ఉపాధ్యాయుల కోసం సంక్షేమానికి నిధి ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి తోడు పడతానని కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం కరీంనగర్ పట్టణంలో పలువురి పట్టభద్రులను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పలువురి పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యారంగం నుండి  పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాను గెలిస్తే ఒక ప్రైవేటు టీచర్ గెలిచినట్టేనని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల సంక్షేమానికి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళల కృషి చేస్తానని ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతతో పాటు, హెల్త్ కార్డుల మంజూరీకి కృషి చేస్తానని ని వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలల అనుమతుల మంజూరి సమయంలో ఉన్న నిబంధనలను సరళీకృతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రైవేటు జూనియర్ డిగ్రీ పిజి కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు, విద్యార్థులకు స్కాలర్షిప్పులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. గత ఐదు నెలలుగా ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో గ్రంధాలయాలను సందర్శించి చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించాలని కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి గ్రంధాలయాలకు వచ్చే విద్యార్థుల విజ్ఞప్తి మేరకు తాను స్వచ్ఛంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ను కూడా అందించినటు వెల్లడించారు.ప్రైవేటు విద్యారంగం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు రాజకీయ రంగంలో కూడా నూతన ఒరవడిని సృష్టిస్తానని పేర్కొన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన కీ.శే. జున్నూతుల కౌసల్య స్మారకార్థం వారి 5వ వర్ధంతిని పురస్కరించుకొని వారి భర్త జున్నూతుల నారాయణరెడ్డి, వారి కుమారుడు జున్నూతుల రాఘవరెడ్డి(ఎస్పీజిఓ) ప్రధానమంత్రి సురక్ష అధికారి ఎలబాక, గంగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో జున్నుతుల నారాయణరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎలబాక ఇంచార్జీ, హెచ్ఎం పావని మాట్లాడుతూ దాతలు నారాయణరెడ్డి, ప్రధానమంత్రి ముఖ్య భద్రత అధికారి రాఘవరెడ్డి, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారికి అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు. గంగారం జడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంకా చాలా మంది దాతలు ముందుకొచ్చి ప్రభుత్వ పాఠశాలకు వారి చేయూతనిచ్చి, ఈ పాఠశాలలను కాపాడాలని కోరుతూ అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జున్నూతుల నారాయణరెడ్డి, ఎలబాక హైస్కూల్ ఐసిహెచ్ఎం పావని, వెంకట రమణ, బల్వీర్ సింగ్, వెంకట నరసింహారెడ్డి, మహేందర్, సతీష్ కుమార్, గంగారం ఐసిహెచ్ఎం విజేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అజయ్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, సభ్యులు గంధం సుమన్, దరిపెల్లి మురళి, అంకతి వేణు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైవర్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులచే అవగాహన ర్యాలీ

**సూర్య కరీంనగర్ టౌన్**




డ్రైవర్ దినోత్సవం పురస్కరించుకొని ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా స్థానిక ప్రకాశం గంజిలోని లలిత హై స్కూల్, విద్యార్థిని విద్యార్థులు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్తో కలిసి అవగాహన ర్యాలీనీ ఆర్టీసీ బస్టాండ్ నుండి గీతా భవన్ చౌరస్తా వరకు డ్రైవర్లను సత్కరిస్తూ ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య వంతులు చేయడానికి ఏ విధమైన రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించడానికి ఇట్టి అవగాహన ర్యాలీనీ నిర్వహించడం జరిగింది.ఇందులో కరీంనగర్ బస్టాండ్ ఆర్టీసీ కరీంనగర్ వన్ డిపో, టు డిపో డిఎం, లలిత పాఠశాల కరస్పాండెంట్ బండ శ్రీకాంత్, ప్రిన్సిపల్ స్వప్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హారిక, శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## జమ్మికుంట హమాలి సంఘం అధ్యక్షులుగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మండల హమాలి సంఘం అధ్యక్షునిగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం హమాలీ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో హమాలీ బ్యాచ్ పెద్ద మనుషులందరూ రాజేశ్వరరావును తమ సంఘం నాయకుడిగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షునిగా పింగిలి రమేష్ ఉపాధ్యక్షులుగా వీర్ల సాంబమూర్తి ప్రధాన కార్యదర్శిగా సిరిమల్లె వీరయ్య సభ్యులుగా పోతుల చంద్రమౌళి కాంతారావు సమ్మయ్య భాస్కర్ అశోక్ నరసయ్య కొమురయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్న హమాలి కార్మికులకు  కృతజ్ఞతలు తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## బ్రహ్మోత్సవాల నిర్వహణ కోసం విరాళం అందించిన పురుమల్ల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని మార్కెట్లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించబోయే బ్రహ్మోత్సవాలలో భాగంగా కరీంనగర్ జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ పురుమల్ల శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకున్నరు.అనంతరం వచ్చే నెల నుండి జరగబోయే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబందించిన పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల కోసం ప్రభుత్వం తరఫున ఎలాంటి సహాయ సహకారం కావాలన్న అందిస్తామని తెలిపారు. అలాగే బ్రహ్మోత్సవాల నిర్వహణ కోసం తన వంతుగా ఒక లక్ష ఒక వెయ్యి (1,11,000) రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుధాకర్, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాం రెడ్డి,రాం రెడ్డి, మహిళా కాంగ్రెస్ సభ్యులు,పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాది రవితేజకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**



టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ హైకోర్టు న్యాయవాది జీడీ రవితేజను శనివారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన లీగల్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ జీడి రవితేజ పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సి డిపార్ట్ మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జీ తిప్పారపు సంపత్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు పుల్లూరి  సదానందం, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్, జాను, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మహాత్మా నగర్ గ్రామంలో ఎలుక ఎల్లమ్మ, నేదునూరి సాంబయ్యకి ఆర్థిక సహాయం చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సరిత, కాంగ్రెస్ నాయకులు అశోక్, ప్రసాద్, ఎల్లారెడ్డి,రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొని చెక్కులను వారికి అందజేయడం జరిగినది.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో 57 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబం అభివృద్ధి చెందడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, ఎమ్మార్వో శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్, ఆర్ఐ రవి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## హుజురాబాద్ కోర్టులో న్యాయవాదులకు క్రీడలు

**సూర్య, హుజురాబాద్**



రిపబ్లిక్ డేను పురస్కరించుకొని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ న్యాయస్థానంలో న్యాయవాదులకు క్రీడోత్సవాలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు న్యాయవాదుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని, అదే విధంగా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమేగాక ఆరోగ్యవంతమైన జీవితాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సబ్ జడ్జీ పిబి కిరణ్ కుమార్, కరీంనగర్ సబ్ జడ్జీ కె. వెంకటేష్, జూనియర్ సివిల్ జడ్జీ పి. ఆలేఖ్య, మేజిస్ట్రేట్ లు గెడెం స్వాతి, పద్మ సాయిశ్రీ, ఏజీపీ గుర్రం శ్రీనివాస్, కార్యదర్శి మట్టేల తిరుపతి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి సౌమిత్ర, అలేఖ్యలతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు, బహుమతులు ప్రధానం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలం తనుగుల పాఠశాలలోని జెడ్పిహెచ్ఎస్ విద్యా ర్థులకు 7000 రూపాయలతో మధ్యాన్నం భోజనం ప్లేట్లు, ఆటల్లో గెలుపొందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 3000 రూపాయల బహుమతులు, ఎక్కువ రోజులు పాఠశాలకు వచ్చిన వారికి చదువులో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు 1000 రూపాయలు, ప్రోత్సాహకంగా 11,000 రూపాయల వ్యయంతో తనుగుల పాఠశాల పూర్వ విద్యార్థి పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం పాఠశాలలో పనిచేస్తున్న తోట రాజు ఎస్జిటి వారి తల్లిదండ్రులు తోట రాయలింగు-ఆగమ్మ జ్ఞాపకార్థం జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత, తనుగుల హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణమయి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజని కుమార్, పంచాయతి కార్యదర్శి శ్రీకాంత్, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి  గ్రామంలో విలేజ్ పెట్రోలింగ్ చేస్తుండగా గ్రామపంచాయతి ఆఫీసు ఎదురుగా ట్రాక్టర్ టిఎస్ 02 ఈఏ 4794, ట్రాలీ టిఎస్ 03 ఎప్డి 4870గల ఇసుక లోడుతో పోలీసులకు ఎదురైంది. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్లను డ్రైవర్, ఓనర్ను పోలీసు స్టేషన్కు తీసుకొని వచ్చి డ్రైవర్, ఓనర్ ఏరుకొండ మోహన్ పైన కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఓటు హక్కు పై ప్రతిజ్ఞ

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మండలంలోని ఎమ్మార్వో,ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఓటర్ హక్కు పై ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకుందాం

## - ఎన్నికలయ్యేదాకా కష్టపడండి - పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల ఇండ్లకు వెళ్లండి

## - కాంగ్రెస్ మోసాలను ఎండగట్టండి

## - బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో శరవేగంగా దేశాభివృద్ధి జరుగుతోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మోదీ పాలనలోనే పట్టభద్రులు, ఉపాధ్యాయులుసహా అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమని చెప్పారు. రోజ్ గార్ మేళా పేరుతో ఇచ్చిన హామీ మేరకు ఎక్కడా అవినీతి ఆరోపణలకు తావులేకుండా 9 లక్షల 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. కరీంనగర్ లోని శుభమంగళ గార్డెన్స్ లో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో నూతనంగా నియమించిన బీజేపీ మండలాధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్



ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, గోదావరి అంజిరెడ్డితోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ డి.శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, గోదావరి అంజిరెడ్డి లను సమావేశానికి హాజరైన నేతలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పరిచయం చేశారు. ఈసారి ఎలాగైనా రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకునే దిశగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేసి టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని కోరారు. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో చేసిన మోసాలను వివరించాలన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, పీఆర్సీ పెంపు, 317 జీవో సవరణ, డీఏ బకాయిల చెల్లింపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీలను తుంగలో తొక్కిన అంశాన్ని విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

## పెండింగ్ కేసులపై ఆరా తీసిన

# పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లకు చెందిన పోలీసు అధికారులతో శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఆన్లైన్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. పెండింగ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్, గ్రేవ్ అండర్ ఇన్వెస్టిగేషన్, లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం(పోక్సో) కేసుల పరిష్కారం, నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాల చట్టం క్రింద నమోదైన కేసుల పురోగతిపై ఆయా పోలీస్ స్టేషన్ ల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ల వారిగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని, డీసీపీ, ఏసిపి , సిఐ స్థాయి అధికారులతో రివ్యూ చేసి ప్రణాళిక ప్రకారం స్టేషన్ హౌస్ ఆఫీసర్లు చర్యలు తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయని వివరించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలని, పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని చెప్పారు. నమోదైన కేసులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్, పిఎంఎ, డిఎన్ఏ, మెడికల్ సర్టిఫికెట్స్ ఎస్సీ, ఎస్టీ కేసుల్లో క్యాస్ట్ సర్టిఫికెట్స్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వచ్చేలాగా చూడాలని అన్నారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలని, పాత నేరస్థులపై నిఘా ఉంచి జైలు నుండి రిలీజ్ అయ్యే వారి కదలికల పై పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. కమిషనరేట్ పరిధిలో జరిగిన నేరాల మాదిరిగా ఒకేలా పక్క జిల్లాలో ఏమైనా జరిగాయా, ఒకవేళ జరిగితే నిందితులను పట్టుకొన్నారా అనే వివరాలు తెలుసుకోవాలని, ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసుకుని నిందితులను పట్టుకొని రికవరీ శాతాన్ని పెంచాలని, ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని



సూచించారు. నేరాల నియంత్రణకు విసిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి సిసి కెమెరాల ప్రాముఖ్యత, ఉపయోగం పై ప్రజలకు అవగాహనా కల్పించి కెమెరాల ఏర్పాటు కు కృషి చేయాలని చెప్పారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రతి సబ్ డివిజన్, ప్రధాన పట్టణ పోలీస్ స్టేషన్ లలో తప్పనిసరిగా డ్రోన్ ఉండాలని, డ్రోన్ సహాయంతో పెట్రోలింగ్ నిర్వహించాలని చెప్పారు. ఇంకా ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పెద్దపల్లి డీసిపి చేతన, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏసీపీ ట్రాఫిక్ నరసింహులు, ఎఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్, ఏఓ శ్రీనివాస్, సిసిఆర్బీ ఇన్స్పెక్టర్ సతీష్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జి.రమేష్ బాబు, ఇన్స్పెక్టర్ అజయ్ బాబు, కృష్ణ, శ్రీధర్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐ లు దామోదర్, వామన మూర్తి, శ్రీనివాస్, సిసి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి ఆయుధం ఓటుహక్కు

## - అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజాస్వామ్య దేశంలో సామాన్య పౌరుడి అసామాన్య ఆయుధం ఓటుహక్కు అని.. ఎన్నికల వేళ ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ సింగ్ బొమ్మ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఓటును మించి ఏది లేదు– నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ర్యాలీ తీశారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఓటర్లను ఉద్దేశించి ప్రసంగించిన వీడియో సందేశం వినిపించారు. తరువాత ఉత్తమ సేవలు అందించిన ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు, టెక్నికల్ మేనేజర్లు, బీఎల్వోలకు జిల్లా ఉన్నతాధికారులు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు అందించారు. పలువురు సీనియర్ సిటిజన్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.నవీన్ కుమార్, శ్రీనివాస్, కనుకయ్య, ఎస్.సంపత్, ఈడీఎం శ్రీనివాస్ రెడ్డికి, బీఎల్వోలు కె.స్వరూపారాణి, ఎస్.రాధ, టి. పద్మ, టి. శ్రీదేవి, కమలాకర్ కు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. వివిధ మండల స్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన పలు పాఠశాలల విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం కళాకారులు ఓటు హక్కు




ప్రాధాన్యతను వివరిస్తూ పాటలు పాడారు. అంతకుముందు ర్యాలీని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, ఇతర అధికారులతో కలిసి ప్రఫుల్ దేశాయ్ ప్రారంభించగా కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు, స్కౌట్, గైడ్స్ విద్యార్థులు, కలెక్టరేట్, రెవెన్యూ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, డీడబ్ల్యుఓ సబిత, డీఆర్డీఓ శ్రీధర్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డీవైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి, సీఐ కోటేశ్వర్ రావు, మెప్మా పీడీ వేణు మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విభిన్నమైన కథనాలకు వేదికగా సూర్య దినపత్రిక

### - జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత

**సూర్య జగిత్యాల**



విభిన్నమైన కథనాలకు వేదికగా సూర్య దిన పత్రిక నిలుస్తుందని జగిత్యాల అదనపు కలెక్టర్ రెవెన్యూ బి ఎస్ లత అన్నారు. శనివారం ఐడివోసి లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో సూర్య 2025 డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు ప్రజలకు చేరవేయుటలో సూర్య ముందుంటుందన్నారు. సూర్య పాత్రికేయులు జిల్లాలో అధికారుల సమన్వయంతో ముందుకు వెళుతూ అటు పత్రికా యాజమాన్యానికి ఇటు అధికార యంత్రాంగానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి పారదర్శకంగా కృషి చేస్తున్న సూర్య దిన పత్రిక యాజమాన్యం పని తీరు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రతినిధులు గుర్రం చంద్ర శేఖర్, పిట్టల శ్రీనివాస్, పాత్రికేయులు గాజుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మార్చి మొదటి వారం లోపు డబుల్ బెడ్ రూమ్ ల వద్ద మౌలిక వసతుల పనులు పూర్తి.

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రెండు పడక గదుల ఇండ్ల వద్ద లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు మార్చి మొదటి వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం పెద్దపల్లి లోని కూనారం రోడ్డు సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని సందర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అక్కడ మౌలిక వసతుల నిర్మాణ పనుల పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కూనారం రోడ్డు వద్ద గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వద్ద మౌలిక వసతుల కల్పన పనులు దాదాపు పూర్తయ్యాయని,చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద లబ్ధిదారులకు అవసరమైన విద్యుత్ సరఫరా, త్రాగు నీటి సరఫరా, డ్రైయినేజ్ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, మార్చి మొదటి వారం నాటికి పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏ.ఈ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 29 నుండి శైశిర నవరాత్రులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మాఘ మాసం సందర్భంగా కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఈనెల 29 నుండి ఫిబ్రవరి 6 వరకు శైశిర నవరాత్రులు ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతాయని ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్ తెలిపారు. ఈ నవరాత్రులలో భాగంగా తొలిరోజు ఉదయం 6గంటలకు అమ్మవారికి సంపూర్ణ అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, మహాహారతి, ధ్వజారోహణ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. 30న ఉదయం గోపూజ, పుణ్యహవచనం, కలశ స్థాపన, 1వ తేదిన డుండి చతుర్థి పురస్కరించుకుని శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికి విశేష అభిషేకం,పూజలు జరుగుతాయని, 3వ తేది వసంత పంచమి సందర్భంగా అమ్మవారు సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని ఆయన పెర్కోన్నారు. 4వ తేది రథసప్తమి పూజలు, 6వ తేదిన సామూహిక చండీహెూమం జరుగుతుందని భక్తులు ఈ నవరాత్రుల పూజల్లో పాల్గోని అమ్మవారి కరుణాటాక్షాలకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## జెండాలను పక్కనపెట్టి

# అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తామని చెప్పి బండి సంజయ్ కొత్త నాటకానికి తెరలేపాడు

### - సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

జండాలు పక్కకు పెడుదాం అభివృద్ధి జండా పడుదాం అన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, కరీంనగర్ నగర ప్రజలను తప్పుదోవ తెరలేపాడని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్య క్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలపై ఫైర్ అయ్యారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో శుక్రవారం నిర్వహించిన అభివృద్ధి సభలో జెండాలను పక్కనపెట్టి అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తామని చెప్పిన సంజయ్, బిజెపి ఎన్నికల ప్రచార సభ మాదిరిగా నగరంలో ఫ్లెక్సీలు కట్టి, హోర్డింగు లతో నింపడమే నిదర్శనం అన్నారు. ఎంపీగా ఉన్నప్పుడు బండి సంజయ్ కి అభివృద్ధి గుర్తుకు రాలేదని స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అకస్మాత్తుగా నగర ప్రజలపై సవతి తల్లి ప్రేమను మొలకపోసినట్టు ఇప్పుడు అకస్మాత్తుగా జ్ఞానో దయం కలగడం హాస్యాస్పదమన్నారు. సభ సక్సెస్ అయిన, సంజయ్ సఫలం కాలేదని చెప్పారు. సుమారు 800 కోట్ల రూపాయలతో స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు జరగగా ఇందులో కేంద్రం వాటా 50% రాష్ట్ర ప్రభుత్వ వాటా 50 శాతం ఉంటుందని కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే స్మార్ట్ సిటీ అభివృద్ధి జరిగి నట్టు ప్రజలను కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ మభ్యపెట్టడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర



మంత్రిగా ఉన్న సంజయ్ కి ఇప్పటికే నా చిత్తశు ద్ధి ఉంటే ఒక్క పనైనా కరెక్ట్ గా చేసి పూర్తి చేయాలని సవాల్ విసిరారు. 800 కోట్లలో 400 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య వాటా లేదా అని ప్రశ్నించారు. మొన్నటికి మొన్న స్మార్ట్ సిటీ పనులను వేగవంతం చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా డబ్బులను విడుదల చేసిన విషయాన్ని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు. ప్రోటోకాల్ అంశంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి నిర్మిత పనికి రాదని చేయి మాదే కన్ను మాదే కాబట్టి ఇది మరోసారి పునరావృతం కాకుండా జిల్లా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఇది సున్నితమైన హెచ్చరికగా భావించాలన్నారు. ఎవరో చెప్పారని రాష్ట్ర మంత్రుల విషయంలో, ప్రోటోకాల్ అంశంలో జిల్లా అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజా పాలన గ్రామ సభలపై ప్రతిపక్షాలు నిరాధారమైన ఆరోపణలు చేయడం చూస్తుంటే కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టుందని ఎద్దేవ చేశారు ఉనికిని చాటుకునేందుకే బిజెపి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు గత 10 ఏండ్లుగా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు రైతు కూలీలకు భరోసాను, ఆనాడు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నేడు కాంగ్రెస్ అధి కారంలోకి వచ్చాక అభివృద్ధి సంక్షేమ పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తుండడంతో ప్రజలు పెద్ద ఎత్తున గ్రామసభలకు హాజరవుతున్నారని దరఖాస్తుల స్వీకరణలో స్వల్పంగా లోటుపాట్లు చోటు చేసుకుంటే దాన్ని భూతద్దంలో పెట్టి చూడటం ప్రతిపక్షాల బుద్ధిహీనత్వానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు బతికి ఉన్నాయని తెలిసేందుకే రేవంత్ రెడ్డి సర్కారును విమర్శిస్తు న్నారని దుయ్యబట్టారు. ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ చేయూత పథకాలకు దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియని ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మండల పరిషత్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులకు ప్రజలు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ప్రజలు దరఖాస్తులు పెట్టే అంశంలో ఆందోళన చెందవద్దని ప్రతిపక్షాల మాటలను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమం లో గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారా యణ రెడ్డి,నర్సి రెడ్డి,తమ్మిడి ఎజ్రా,కుర్ర పోచయ, కీర్తి కుమార్,కొట్టె ప్రభాకర్,అజయ్,మసుమ్, ఖలీల్,భారీ, బషీర్, సాయిరాం, అస్తపురం తిరుమల, ఊరడి లత,షబానా, రజిత రెడ్డి,జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి నాలుగు కొత్త పథకాల అమలు

### - మండలంలోని ఒక గ్రామంలో - నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభం
### - పథకాలు లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డు వంటి పథకాలను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు లాంచనంగా ప్రారంభించబోతున్నారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, ఉచిత విద్యుత్తు, రూ.500 గ్యాస్ సిలిండర్ తో పాటు ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది.నేడు నాలుగు ప్రధాన పథకాలు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతుంది. రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుంది.అర్హత కలిగిన ప్రతి చివరి వ్యక్తి వరకు ఈ పథకాలు అందేలా మార్చి నెల చివరిలోపు ప్రక్రియ మొత్తం పూర్త



య్యేలా ప్రణాళిక రూపొందించారు అధికారులు .ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని ఆదివారం నాలుగు సంక్షేమ పథ కాలను ప్రారంభించనున్నారు.ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామా లను ఎంపిక చేయాలని నిర్ణయించారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. గ్రామంలో లాంచింగ్ కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రదర్శించేందుకు ఆడియో వీడియో ఏర్పాటలను చేశారు.గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే ఆదివారం ప్రకటించే జాబితాలో యాడ్ చేయ నున్నారు.నూతన రేషన్ కార్డుల జారీను తహ సిల్దార్ బృందం,ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ & నరేగా బృందం పరిశీలించనున్నారు. నిజమైన లబ్ధిదారు లకు ఏమాత్రం అన్యాయం జరగోద్దని అనర్హులైన వారికి లబ్ధి చేకూర్చితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి అధికారులను హెచ్చరించారు.నేడు ప్రతిష్టా త్మకంగా ప్రారంభించబోతున్న ఈ నాలుగు పథ కాల లాంచింగ్ కోసం అధికారులు ప్రతి మండ లంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు.

## లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సు

**సూర్య, హుజురాబాద్**



జాతీయ రోడ్డు భద్రత మహో త్సవం సందర్భంగా హుజు రాబాద్ పట్టణంలో శనివారం మోటార్ వాహనాల తనిఖీ అధికారి కంచి వేణు ఆధ్వ ర్యంలో లారీ డ్రైవర్లకు రహదారి భద్రతల పట్ల అవగాహన సదస్సు జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరం అని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనాలు నడపకూడదని అన్నా రు. ట్రాఫిక్‌ను గమనించి సహనంతో రోడ్డు దాటాలని, క్షేమంగా చేరుటకు ఏకైక మార్గం, డ్రైవర్ల తమ పక్కన ఎవరిని ఎక్కించుకోకూడదని అన్నారు. భద్రత ప్రతి ఒక్క రికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ గుర్రం శ్రీకాంత్, లారీ డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీ-షర్ట్స్ అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్‌లో జంగపల్లి అనిల్ & టీంకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి చేతుల మీదు గా శనివారం క్రీడా మైదానంలో వారి టీం సభ్యుల అందరికి టీ-షర్ట్స్ ని అందజేశారు. ఆటలకు సంబందించినవి మాత్రమే కాకుండా ఇంకా ఎన్నో రకాల సేవలు అందించాం, ఇకముందు అందిస్తూనే ఉంటామని ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ సతీష్, మచ్చగిరి రాము, మల్లారపు అరుణ్ కుమార్, పోతుల కుమార్, సుందరం ఫౌండేషన్ సభ్యులు జంగపల్లి లక్ష్మణ్, కన్నూరి నగేష్, చెన్నోజు చంద్రశేఖర్‌తో పాటు టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

**- ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవం తం చేయాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహిం చనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను శనివారం ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు పరిశీలించారు. వేడు కల్లో భాగంగా నిర్వహించనున్న పరేడ్, ఉత్తమ ఉద్యోగుల సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాల కోసం సివిల్, సెక్యూరిటీ, ఎలక్ట్రికల్, పర్సనల్ విభాగాల ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సలహాలు, సూచనలు అందించారు. వేడుకల్లో పాల్గొననున్న వివిధ పాఠశాలల విద్యా ర్థినీ విద్యార్థులు, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిర్దే శించిన పనులను త్వరితగతిన పూర్తి చేసి వేడుకలు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూ రిటీ ఆఫీసర్ షబ్బీరొద్దీన్, ఫారెస్ట్ ఆఫీసర్ కళ్యాణ్, అధికారులు గుర్రం శ్రీహరి, కోల శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## అందరి ప్రయోజనాల కోసం కృషి చేస్తా

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని పదవీ విరమణ పొందిన కౌన్సిలర్ల ప్రయోజనం కోసం కృషి చేస్తానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూడా అందర్ని గెలిపించుకోవడానికి తాను ముందు ఉంటానని ఆయన అన్నారు. ఇప్పటి వరకు తమ పదవీకాలంలో హుజురాబాద్ అభివృద్ధి కోసం కృషి చేసిన కౌన్సిలర్లను అభినందించారు. మీరు చేసిన మంచి పనులే మీకు రాబోయే కాలంలో మేలు చేస్తాయని ఆయన అన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ జి. సాంబరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అశ్విని గాంధీ, జూనియర్ అకౌంట్స్ అధికారి జి. సంధ్యారాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రషీద్, సీనియర్ సహాయకులు శ్రీకాంత్, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ యం.కిషన్ రావు, కార్యాలయ సిబ్బంది, సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

## గొప్పగా చెప్పుకునేలాగా విద్యార్థులు ఎదగాలి

**- జీఎం గుండా శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీ యూ ఇంజనీరింగ్ కళాశాలకు చెంది న విద్యార్థులతో సింగరేణి సంస్థ ఎడ్యు కేషనల్ సొసైటీ సెక్రటరీ, జీఎం గుండా శ్రీనివాస్ శనివారం ముఖాముఖి నిర్వహించారు. కళాశాల ఆవరణలోని సెమినార్ హాల్‌లో జరిగిన కార్య క్రమంలో శ్రీనివాస్ ఎనిపిఎల్లో వేల కోర్సులు ఉంటాయని, దీని సర్టిఫికెట్ కి ఎంతో విలువ ఉందని తెలిపారు. గేట్ ప్రయోజనాలను వివరించారు. డేటా స్ట్రక్చర్, అల్గారిథమ్ కోడింగ్ సిస్టమ్స్, గూగుల్ సమ్మర్ ఆఫ్ కోడ్, స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున జెండా ఎగురవేసే విధానం లాంటి అంశాలను తెలిపారు. విద్యార్థులను అనేక అంశాలపై మోటివేట్ చేశారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చామనే భావన తీసేయాలన్నారు. కష్టపడి తో మీలో నుంచి కలాం, సత్య నాదేళ్ల లాంటి వ్యక్తులు బయటకు వస్తారన్నారు. మీ గురించి గొప్పగా చెప్పుకునే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ రమణ, ఫిజికల్ డైరెక్టర్లు పింగళి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో రాణించిన ప్రధానోపాధ్యాయుడు

**సూర్య, రాయికల్**



ఈ నెల 21 నుండి 25 వరకు పుదుచ్చేరిలో జరిగిన ఆరు రాష్ట్రాల దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరి పల్లి ప్రధానోపా ధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ ప్రశంస పత్రం,జ్ఞాపిక అందుకున్నాడు. అభయ్ రాజ్ రూపొందించిన తక్కువ ఖర్చు,ఖర్చు లేని బోధనోపకరణాలతో కూడిన సూపర్ సైన్స్ కిట్ కు ప్రత్యేక బహుమతి లభించగా,పుదుచ్చేరి ఎస్ సి ఆర్ టీ డైరెక్టర్ ప్రియదర్శిని,జాయింట్ డైరెక్టర్ శివగామి చేతుల మీదు గా అందుకున్నారు.ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధి కారి రాము,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్,మండల విద్యాశాఖాధి కారి శ్రీపతి రాఘవులు,ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినందించారు.

### తెలుగు ప్రజల సాంప్రదాయంగా నిర్వహించేదే ఈ

# బొమ్మల కొలువు వేడుకలు

### - ఆర్జీ-2 ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బొమ్మల కొలువు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలుగు ప్రజల సాంప్రదాయంగా నిర్వహించేదే ఈ బొమ్మల కొలువు వేడుకలు అని డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పర్సనల్) జి.వెంకటేశ్వర రెడ్డి సతీమణి సునీత వెంకటేశ్వరరెడ్డి, ఆర్జీ-2 ఏరియా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య, ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య లు అన్నారు. ఆర్జీ-2 ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో 8వ కాలనీ లోని ఎన్ సిఓఎ క్లబ్ నందు "బొమ్మల కొలువు" ను వైభవంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్జీ-2 ఏరియా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు వనజ వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పర్సనల్) జి.వెంకటేశ్వర రెడ్డి సతీమణి సునీత వెంకటేశ్వరరెడ్డి హాజరయ్యారు. హాజరైన అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, కొబ్బరి కాయలను కొట్టి అమ్మవారికి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ బొమ్మల కొలువులో ప్రధాన ఆకర్షణగా నిలిచిన అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని ఎంతో అందంగా తీర్చిదిద్దారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా



అమ్మవార్లు, సంక్రాంతి లక్ష్మి, గొబ్బెమ్మలు, భోగి మంటలు, బతుకమ్మ, సమ్మక్క సారక్క జాతర, బృందావనం, వన్యప్రాణులను సంరక్షించడం, వినాయకుడు, అల్లూరు గ్రామం, పల్లె వాతావరణం అనే వివిధ రకాల అంశాలపై అవగాహన కలిగేలా బొమ్మలను ఏర్పాటు చేశారు. తెలుగు ప్రజల సాంప్రదాయంగా నిర్వహించే ఈ బొమ్మల కొలువు వేడుకలు ఇప్పటికీ ఏ మాత్రం వన్నె తగ్గకుండా మహిళలందరూ ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా సంతోషమని డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పర్సనల్) జి.వెంకటేశ్వర రెడ్డి సతీమణి సునీత వెంకటేశ్వరరెడ్డి అన్నారు. "బొమ్మల కొలువు" నిర్వహించడం వలన అందరికీ మంచి జరుగుతుందని, దుర్గ మాత కు మంగళ హారతులు ఇచ్చి అమ్మ దీవెనలు అందరి మీద ఉండాలని కోరారు. ప్రతి ఏటా నిర్వహించే "బొమ్మల కొలువు" ఎంతో రమ్యంగా ఉంటుందని అన్నారు. బొమ్మల కొలువును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మరొక విశిష్ట అతిధిగా డిడిఎంఎస్ బానోతు వెంకన్న హాజరై మాట్లాడారు. మొదటి సారి ఈ బొమ్మల కొలువును వీక్షించడం ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు. బొమ్మల కొలువు అందరూ కలిసికట్టుగా మన సంస్కృతి సంప్రదాయాలతో వివిధ రకాల అంశాలపై అవగాహన కలిగేలా బొమ్మలను ఏర్పాటు చేయడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జిఎంలు, వారి సతీమణులు నరేంద్ర అలివేణి సుధాకర రావు, కొప్పుల విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, మాలతి సూర్యనారాయణ, లలితా గుప్తా, అనిత లలిత్ కుమార్, వాణి శ్రీనివాస్ రెడ్డి, లేడీస్ క్లబ్ సెక్రటరీ కల్పన, సభ్యులు సృజన, శోభన, మంజుల, లత,కవిత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథనిలో దుద్దిల్ల రాజ్యాంగం

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సంవిధాన్ కో బచావ్ అని రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని దేశమంటా తిరుగుతుంటే మంథనిలో రాజ్యాంగాన్ని ఖునీ చేసి దుద్దిల్ల రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్ ఆరోపించారు. శనివారం సెంటినరీ కాలనీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా తాము సభలకు అనుమతి కోరితే స్థానిక ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ పోలీసులను అడ్డం పెట్టుకుని ఆనుమతులకు నిరాకరిస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని ఆయన విమర్శించారు. మొన్నటికి మొన్న కవితక్క సభకు రామగిరి పోలీసులు అనుమతి నిరాకరించగా నేడు కాటారం పోలీసులు రాజ్యాంగ స్థూప ఆవిష్కరణ సభకు అనుమతివ్వలేదని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేస్తే ఎక్కడ తమ పదవులు ఊడుతాయో అని దుద్దిల్ల శ్రీధర్ నియంత పాలన సాగిస్తున్నాదని దుయ్యబట్టారు. గతంలో మహనీయులు అంబేద్కర్, కొమురం భీం విగ్రహావిష్కరణలను అడ్డుకున్న ఎమ్మెల్యే ప్రస్తుతం అదే పంతాను కొనసాగిస్తున్నాడని తెలిపారు. 2014లో చీకటి పాలనకు ప్రజలు చరమగీతం పాడినట్లే మళ్లీ 2028 లో పునరావృతం అవుతుందని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేధరవేన కుమార్ యాదవ్, నాయకులు కాపురవేన భాస్కర్, రొడ్డ శ్రీనివాస్, వేగోళపు మల్లయ్య, దామెర శ్రీనివాస్, దాసరి మల్లేష్, గండి శ్రీనివాస్, ఇజ్జగిరి సాకేత్, మాక్బోల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని శనివారం రోజున జాతీయ ఓటర్ దినో త్సవం సందర్భంగా జాతీయ ఓటర్ దినో త్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎన్నికల విధానము అవగాహన కోసము పాఠశాలలో నమూనా ఎన్నికలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తహసిల్దార్ ఎం.ఏ ఖయ్యూం విద్యార్థుల చేత ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. 18 సంవత్సరాలు నిండిన ముగ్గురు యువకులకు ఓటర్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు మాట్లాడుతూ ప్రజాస్వా మ్యంలో ఎన్నికల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరు ఓటును సద్విని యోగం చేసుకోవాలని,ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మునిసిపల్ వైస్ చైర్మన్ రమాదేవి మాట్లాడుతూ 18 సంవత్సరా లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. కౌన్సిలర్ మేకల అనురాధ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి ఓటర్లు కాబట్టి పాఠశాల స్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు ఎన్నికల విధానం గురించి పూర్తిస్థాయి అవగాహన కలుగుతుందని అన్నారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ విద్యా వంతులను సమాజం పట్ల అవగాహన ఉన్న వారిని మాత్రమే ఎన్నికలలో ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్, మల్లేశం, సత్యనారాయణ,గంగ జమున, నాగరాజు, తిరుమల, గంగాధర్, వనిత,పారుపల్లి గంగాధర్, పద్మజ,యాస్మిన్, ఫాతిమా, శ్రీకాంత్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరుగా ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత

**- ఆర్డీవో రమేష్ బాబు**

**సూర్య, హుజురాబాద్**




ఓటరుగా ఓటు వేయడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని హుజురాబాద్ ఆర్డీవో సిహెచ్ రమేష్ బాబు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో, ఉద్యోగులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారిచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఎన్నికల్లో తప్పనిసరిగా కుల, మత వర్గాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. నిజాయితీగా ప్రతి ఓటరు ఓటు వేయడం వల్ల మంచి ప్రతినిధులు ఎన్నిక అవుతారని అన్నారు. మన బాధ్యత సక్రమంగా నిర్వర్తించకపోతే నష్టపోయేది ప్రజలే అని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఓటరుగా ఓటు వేయడం తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయ రావు, ఆర్ఐ రంజిత్ రెడ్డి, శేఖర్, తులసీదాస్, మురళీ మోహన్, భాస్కర్, జ్యోతి రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- డి.యి.ఓ మాధవి**

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలంలోని రచ్చపల్లి పాఠశాలలో జరిగిన పేరెంట్ టీచర్ మీటింగ్‌కు వచ్చిన జిల్లా విద్యాశాఖాధికారి మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రతీ ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడాలని జిల్లా విద్యాధికారిణి మాధవి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత అనుభవం గల ఉపాధ్యాయులున్నారని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. రచ్చపల్లి పాఠశాలలో నిర్వహిస్తున్న వినూత్న పద్ధతులతో విద్యార్థులు అన్ని సామర్థ్యాలు సాధిస్తున్నారని ఇక్కడ పాఠశాల గోడలపై చిత్రించిన టి ఎల్ ఎం చక్కని ఫలితాలు ఇస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేరెంట్ టీచర్ మీటింగ్ కు వచ్చిన తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించుట జరిగింది అలాగే ధారాలంగా చదువుతున్న విద్యార్థులకు జిల్లా విద్యాధికారి చేతులమీదుగా ఓ ఆర్ ఎఫ్ బ్యాడ్జిలను అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీమోహనా చార్యులు, ఉపాధ్యాయులు సంపత్, లక్ష్మణ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ ప్రమీల, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య ధర్మారం**



పెద్దపెల్లి జిల్లా, ధర్మారం మండలం, మల్లాపూర్ గ్రామంలోని రైతు వేదికలో ఈరోజు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ నిర్మించిన ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి ఆసుపత్రి ద్వారా శంకర ఐ హాస్పిటల్ ఇన్చార్జ్ పరికిపండ్ల రామ్ ఆధ్వర్యంలో, ముఖ్య అతిథులు పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి, ధర్మారం బిజెపి మండల అధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరంను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ సేవలు మరింత విస్తరించాలని కోరుతూ వారు చేస్తున్న సేవలను కొనియాడారు. తర్వాత ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఈరోజు శిబిరం ద్వారా దాదాపు 300 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించాము. ఇందులో నుండి దాదాపు 150 మందికి కంటి సమస్యలు ఉన్న రోగులను హైదరాబాద్ నానాక్ రామ్ గూడా లోని శంకర్ ఐ విజన్ సెంటర్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్ 9652034500, శంకర ఐ హాస్పిటల్, బసంత నగర్, పెద్దపెల్లి జిల్లాను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, డిప్యూటీ సీఈవో కీర్తి నాగర్జున, హాస్పిటల్ ఇంచార్జ్ పరికిపండ్ల రామ్, ధర్మారం ఇంచార్జ్ మామిడిశెట్టి శ్రీనివాస్, ధర్మారం బిజెపి మండల అధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి కమ్మర్ ఖాన్ పెట్, మల్లాపూర్ మాజీ సర్పంచ్ లు గంధం వరలక్ష్మి నారాయణ, గంధం మల్లయ్య, ముగుసాల శ్యామ్ సుందర్ రెడ్డి, సాయవేణి సతీష్, సంతోష్, కొట్టకొల్ల నరసయ్య, గుంటి రమేష్, ఎండి బాబా,వెలుగటూర్ ఇంచార్జ్ గోపతి జనార్ధన్, మంచిర్యాల్ ఇంచార్జ్ ముంగల మహేష్, సీనియర్ వాలంటీర్లు తిరుపతి, మహేష్ పటేల్, సాయవేని సతీష్, బొమ్మేన రమేష్, చంద్రశేఖర్, కన్నం వెంకటేష్, కన్నం పవన్, సంఘ వెంకటగిరి, హాస్పిటల్ డాక్టర్ల బృందం, నలుమూలల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంతోమంది త్యాగ ఫలితం గణతంత్ర దినోత్సవం

**సూర్య కొత్తపల్లి**



ఎంతోమంది త్యాగం ఫలితంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈరోజు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారని కొత్తపల్లి మాజీ సర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశ ప్రజాస్వామిక దేశం అని ప్రజాస్వామిక దేశం కోసం బలమైన అతిపెద్ద భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నతమైన వ్యక్తుల కృషి, సేవ పట్టుదల ఫలితంగా ఈరోజు మనం వేడుకలు జరుపుకుంటున్నామని వారిని గుర్తు చేస్తూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో రోజులు కష్టపడి భారత రాజ్యాంగాన్ని రచించారని మహనీయుల స్ఫూర్తితో భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అనుమల్ల మిత్ర మండలి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమైన వడ్డేపల్లి రాంచందర్

**సూర్య-గోదావరిఖని**



కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో శనివారం న్యూఢిల్లీలో జాతీయ ఎస్సీ కమిషన్ ప్రధాన కార్యాలయంలో ఆ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ తన ఛాంబర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి రోజ్‌గార్ ప్రోత్సాహన్ యోజన (పి.ఎం.ఆర్.పి.వై) దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన(డిడియు- జికెవై), ప్రధాన్ మంత్రి శ్రమ యోగి మంధన్(పీఎం-ఎస్.వై.ఎం), ఇ-శ్రామ్ కార్డ్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలపై చర్చించి కార్మికుల్లో ఈ పథకాల పట్ల మరింత అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని ఎస్సీ కమిషన్ సభ్యులు రాంచందర్ ఆదేశించారు. అదేవిధంగా ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల్లో బ్యాక్ లాగ్ ఖాళీలు, ఉద్యోగ నియామకాలు, ప్రమోషన్స్ విషయంలో ఎస్సీలకు రావాల్సిన స్కీములపై కూడా సమావేశంలో చర్చించారు. కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి నైపుణ్యం లేని, సెమీ-స్కిల్డ్, నైపుణ్యం, అధిక నైపుణ్యం కలిగిన కార్మికుల ప్రమోషన్ల విషయంలో, ముఖ్యంగా డిప్లమా, ఐటిఐ ఒకేషనల్ ట్రెనింగ్ చేసినటువంటి కాంట్రాక్ట్ కార్మికులను నైపుణ్యం గల కార్మికులుగా గుర్తించి వేతనాలు పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సంవత్సరం ప్రావిడెంట్ ఫండ్ స్లిప్పులను కాంట్రాక్ట్ కార్మికులకు అందించాలని, ఈఎస్ఐ ఆసుపత్రుల్లో సిక్ పొందిన కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వం ద్వారా రావలసిన సిక్ లీవ్ డబ్బులను త్వరితగా ఇవ్వాలని చెప్పారు. కనీస వేతనాలు కార్మికులకు అందేలా చూడాలని, పిఎఫ్ కట్టని కాంట్రాక్టర్లపై, యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వయంగా ఢిల్లీ నుండి ఒక బృందం వెళ్లి ఇట్టి అంశాలు ను పర్యవేక్షించాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అతిపెద్ద భారీ పరిశ్రమలు కలిగిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఎన్టీపీసీ థర్మల్ పవర్ స్టేషన్స్, సింగరేణి బొగ్గు గనులు, జెన్కో, ఆర్ఎఫ్ సిఎల్ కర్మాగారాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న స్కీములపై విస్తృత ప్రచారం చేస్తూ అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. రామగుండంను సీ గ్రేడ్ నుండి బి గ్రేడ్‌కు మార్చేందుకు కావలసిన మార్గదర్శకాలు తెలుసుకోవాలని సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

# జిల్లాలో రౌడీ షీటర్స్, హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్‌లపై నిరంతరం నిఘా

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య వేములవాడ**




వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు, సస్పెక్ట్స్‌గా ఉన్న వారికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి తప్ప తరచు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ పోలీస్ స్టేషన్లలో నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని, లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్‌ను తొలగించడం జరుగుతుందని వివరించారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద,అల్లర్లులో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్ కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, ఎస్ఐలు రమేష్, మారుతి, పృథ్వీందర్ గౌడ్,అంజయ్య, అశోక్, ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# ఓట్ల కోసమే-ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఎంతమందికి ఇల్లు ఇస్తారో తేల్చి చెప్పండి - కాంగ్రెస్ మాటల గారడీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

## - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి

**సూర్య-మానకొండూర్**



రానున్న స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందడం కొరకే ఇందిరమ్మ ఇండ్ల జాబితాను విడుదల చేశారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి అన్నారు.మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. గ్రామపంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామ, గ్రామాన గ్రామసభలు పెడుతూ ప్రజలకు మరొకసారి మోసం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు.బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు లిస్ట్ అంటూ కాంగ్రెస్ గారడీ చేస్తుందని అన్నారు. గ్రామానికి 200 నుంచి 500 ఇండ్లు లబ్ధిదారుల లిస్టు ప్రకటించిన ప్రభుత్వం ఎంతమందికి ఇండ్లు ఇస్తుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మీయ భరోసా పథకం ఎలాంటి షరతులు లేకుండా భూమిలేని నిరుపేదల అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వుషకోయిల రమేష్, శీలం కుమార్ యాదవ్, పోచంపల్లి శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గాడిచర్ల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు, దళిత బంధు ఇవ్వనోళ్లు, ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ నాయకులు.ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప కృష్ణమూర్తి, దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫిక్ లు అన్నారు. శనివారం కమాన్ పూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల సమక్షంలోనే పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, అర్హులను ఎంపిక చేయడం కోసం గ్రామ సభలను నిర్వహించడం జరిగిందన్నారు. మీలా దొంగ చాటున జాబితాను తయారు చేయడం లేదన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్ణయాలతో ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయ్యి రాబోయే రోజుల్లో తమ పార్టీలకు పుట్టగతులు ఉండవని గమనించి ప్రజలను రెచ్చగొట్టి లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు, 500 కి గ్యాస్ సిలిండర్, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు క్వింటాల్ కు 500 బోనస్ అందించిన చరిత్ర తమ ప్రభుత్వానిదన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీల నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సొల్ల గట్టయ్య, మల్యాల చిన్న తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి రాజీవ్ రహదారి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పర్లపల్లి కి చెందిన గట్టు సంపత్ (24) కొత్తపల్లి గ్రామ సమీపంలో రోడ్డు దాటుచున్నాడు. ఈ క్రమంలో కరీంనగర్ నుంచి హైదరాబాద్ వెళుతున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని అన్న గట్టు రాజు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎల్ఎండి కాలనీ ఎస్సై వివేక్ తెలిపారు.

# ఆర్జీ-3, ఏపిఏ ఏరియాల ఉత్తమ ఉద్యోగులు వీరే

**సూర్య, సెంటినరీ కాలనీ**



76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగిందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రామగుండం-3 ఏరియా నుంచి ఉత్తమ అధికారిగా ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో సూపరింటెండింగ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న టి.నాగేశ్వరరావు, ఉత్తమ సింగరేణియన్ గా ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో హెడ్ ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న డి.తిరుపతిరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుంచి ఉత్తమ అధికారిగా డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న కె.శ్రీకాంత్, ఉత్తమ సింగరేణియన్‌గా ఎస్.డి.ఎల్. ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న మేకల రమేష్ ఎంపికయ్యారని తెలిపారు. వారిని కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో జరిగే ప్రధాన వేడుకల్లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా సన్మానిస్తారని తెలిపారు. అదే విధంగా రామగుండం -3 ఏరియా నుంచి ఉత్తమ ఉద్యోగులుగా ఓ.సి-1 లో ఇ.పి.ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న పి.రాజిరెడ్డి, ఫోర్ మెన్ (మెకానికల్ ) గా విధులు నిర్వహిస్తున్న బుర్ర రాజు, సి. హెచ్. పి.లో కన్వేయర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న కె.కిషన్, ఓ.సి-2 లో జనరల్ మజ్దూర్(హెూమ్) గా విధులు నిర్వహిస్తున్న సత్రం సమ్మయ్య, ఫోర్ మెన్ (మెకానికల్) గా విధులు నిర్వహిస్తున్న కత్తుల రాజు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుంచి ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఆకునూరి సుమన్, మల్టీ జాబ్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ అజీద్ ఎంపికయ్యారని, వారిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న ఏరియా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని తెలిపారు.

# జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## - మద్దతుగా నిలిచిన జర్నలిస్ట్ మిత్రులు

## - పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**సూర్య,రాయికల్**



రాయికల్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధీర్ రావుకు బాధిత జర్నలిస్ట్ చింత కుంట సాయికుమార్‌తో పాటుకు మద్దతుగా జర్నలిస్ట్ శ్రేణులు ఫిర్యాదు పత్రం సమర్పించారు.ఇట్టి సందర్భంగా జర్నలిస్ట్ జె ఎ సి ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,కోశాధికారి మచ్చ శేఖర్, సీనియర్ జర్నలిస్ట్ లు ఎండిముజాఫర్ ,సింగిడి శంకర్ లు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ సాయికుమార్ పై దాడి చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. శుక్రవారం రాత్రి 11 గంటల సమయం నుండి 11-30 మధ్యలో ఇంటి బయటకు వచ్చిన సాయి కుమార్‌పై బైక్ మీద వచ్చి మోహనికి మాస్క్ ధరించిన ముగ్గురు వ్యక్తులు అతనిపై రాడ్డులతో దాడి చెయ్యగా అతనికి గాయం అయ్యింది.జర్నలిస్ట్‌లను మానసికంగా, శారీరకంగా దెబ్బ తీసే ఇలాంటి దాడులు అన్యాయం అని,పోలీసు విచారణ త్వరితగతిన చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సయ్యద్ రసూల్,వాసం లింబాద్రి, గంగాధర్ సురేష్, మహమ్మద్ రషీద్,మలావత్ వెంకటేష్,ఇమ్మడి విజయ్ కుమార్,యాచమనెని కిరణ్ రావు,ఏనుగంటి రవి,అనుపురం లింబద్రి గౌడ్,మహ్మద్ షకీర్,గన్నవరం గంగాధర్,కొండ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ఎస్సీ హాస్టల్ సందర్శన

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ఎస్సీ హాస్టల్లో శనివారం సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు సందర్శించారు ఈ సందర్భంగా హాస్టల్ స్థితిగతులను పిల్లలని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అధ్యక్షులు తూర్పాటి రాజు, కన్వీనర్ బోరగలరా సారయ్య, గంగిశెట్టి ప్రభాకర్ శశి రాజశేఖర్ రాజు వాసు రామచంద్రు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో పట్టణ అభివృద్ధి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - సుభాష్ జంక్షన్, కమ్యూనిటీ హాల్ ప్రారంభం

సూర్య వేములవాడ

వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్‌లో సుభాష్ జంక్షన్ మరియు ఆదర్శ అంబేద్కర్ సంఘ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూసుభాష్ నగర్ లో సుభాష్ జంక్షన్, అంబేద్కర్ సంఘ భవనాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారుఈ మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ నేటి యువత ముందుకు పోవాలని సూచించారు.మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. వేములవాడ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణలో భాగంగా అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని గతంలో కంటే 1 ఫిట్ ఎక్కువగా పెంచి ఏర్పాటు చేయడం జరిగిందని, రుద్రంగి మండల కేంద్రంలో నాలుగు లక్షలతో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కుల సంఘాలు ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికలుగా నిలుస్తాయని, మూడు మాసాల క్రితం అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి నేడు ప్రారంభం చేసుకున్నామని, వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని స్పష్టం చేశారు.





## ప్రభుత్వ విప్ ఆది చేతుల మీదుగా జాతర గోడ ప్రతి ఆవిష్కరణ

సూర్య వేములవాడ



వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లిలో శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి వారి జాతర గోడ ప్రతి (వాల్ పోస్టర్ )ను శనివారం వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వామివారి జాతరలో భాగంగా ఈనెల 28 న మాఘ అమావాస్య రోజున శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు, ఈనెల 29 బుధవారం ఉదయం 4 గంటలకు శ్రీ శివ కళ్యాణం, రథోత్సవం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో వేములవాడ, పరిసర ప్రాంతాల ప్రజలు,భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి– రాజు, వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాకేష్, రూరల్ మండల అధ్యక్షుడు వాకులాభరణం శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి, చిలుక రమేష్, మైలారం రాము, అరుణ్ తేజ చారి, తిరుపతి రెడ్డి, రొండి లక్ష్మణ్, కొమురయ్య, వెంకటేష్, కొండయ్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు

సూర్య వేములవాడ




వేములవాడ పట్టణంలోని లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంజయ్య ఆధ్వర్యంలో కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యా ర్థుల చేత జాతీయ ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. వేములవాడ పట్టణం లోని ప్రజలకు ఓటరు యొక్క ప్రాముఖ్యత తెలియజేయడానికి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వేములవాడ పట్టణ ఎంపీడీవో అయిన మల్ హొత్ర, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శేఖర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటరు యొక్క పాత్ర, ప్రాధాన్యత గురించి వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. వ్యాసరచన పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ఎంపీడీవో చేతుల మీదుగా ప్రతిభ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వి. జయ భారత రెడ్డి, ఇ. మహేందర్, ఎస్.దేవయ్య, యు. రవీందర్, ఎన్.గోపి, ఎస్.సంతోష్, ఎం.మహేందర్ రెడ్డి, జి. అశోక్, ఎం.శ్రీనివాస రావు, మంగమ్మ, అరుణ, స్వప్న, జ్యోతి, దీపిక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధికి ఓటర్లే కీలకం

- ఓటర్ ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు
- నూతనంగా ఓటు హక్కు పొందిన ఓటర్లకు కార్డులు అందజేత

సూర్య వీర్నపల్లి



వీర్నపల్లి మండలం గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఓటర్ ప్రతిజ్ఞ చేసిన అనంతరం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశమైన భారత దేశం అభివృద్ధి చెందాలంటే ఓటర్లే కీలకం అన్నారు. చదువుకున్న యువత ఓటర్లుగా ఉన్నప్పుడే సరైన నాయకత్వం దేశానికి అందుతుందని, కాబట్టి 18 సంవత్సరాలు పూర్తయిన యువత అంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఓటు హక్కు పొందిన వారికి గర్జనపల్లి బి ఎల్ వో సుశీల ఓటర్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజన్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, అడ్వకేట్ ప్రశాంత్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివితేనే ఉద్యోగాలు

- మాజీ సర్పంచ్ మాదాసి సతీష్

సూర్య కాల్వ శ్రీరాంపూర్



యువత ఇష్టంతో కష్టమనక పట్టుదలతో చదివితేనే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చని కాల్వ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన కరంకొండ సాయి కిరణ్ శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజినీర్ ఉద్యోగానికి ఎంపిక కాగా కాల్వశ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మదాసి సతీష్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సాయి కిరణ్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మదాసి సతీష్ మాట్లాడుతూ యువత సాయి కిరణ్ లాగా కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని మంచి భవిష్యత్ కోసం నిరంతర కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్క యువత సాయి కిరణ్ ను ఆదర్శంగా తీసుకోని ముందుకు పోవాలన్నారు. యువత నైపుణ్యతాభివృద్ధి కోసం వారికి సహాయ సహకారాలు అందించడానికి ముందుంటామన్నారు.ఈ కార్యక్రమం లో వోడ్నాల రమేష్, జాలిగం శ్రీధర్, మద్దుల నరేష్ ,కారుపాకల మల్లేష్, కరంకుంట శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఉచితంగా మెడికేర్ క్యాంపు

సూర్య- పెద్దపల్లి రూరల్



మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉచితంగా గుండె మరియు కంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. బాలసాని లెనిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని కొత్తపల్లి పాఠశాల చైర్మన్ సబ్బు రాజకుమారి సతీష్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 321 మందికి పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరానికి లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో, ఫార్చ్యూన్ మెడ్ కేర్ ఆసుపత్రి, శరత్ మ్యాక్సీ విజన్ కరీంనగర్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఇందులో మధుమేహం, బీపి, ఇసీజీ, 2డిఎకో మరియు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడ్ కేర్ క్యాంపు ఇంచార్జ్ గజవెల్లి గణేష్ గ్రామ యువకులు దబ్బేట అనిల్, మెట్టు రాజేందర్ ఎంపర్ల తిరుమలేష్, బైరి సతీష్ పెర్క తీంకు,వినోద్ యాదవ్, బొబ్బిలి రాకేష్, కలవేన మహేష్ శిలారపు రమేష్,పిల్లి అనిల్, చల్లూరి వంశీ, బన్నీ బొంత వంశీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మాఘ అమావాస్య జాతరకు ఆహ్వానం

సూర్య కోనరావుపేట

కోనరావుపేట మండలం నాగారం శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ఈనెల 29న జరిగే మాఘ అమావాస్య జాతరకు రావాలని ఆలయ కమిటీ, గ్రామస్తులు శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆహ్వానించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిఏటా మాఘ అమావాస్య అమావాస్య జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు జాతరకు హాజరై స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించునున్నట్లు ప్రభుత్వ విప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పాల నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బొమ్మన భాస్కరరావు,కీసరి శ్రీనివాస్ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దుంపటి నాగరాజు, కోశాధికారి సైండ్ల నాగరాజు,ప్రశాంత్,నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు దుస్తుల పంపిణీ

సూర్య కోనరావుపేట

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో ప్రభుత్వం అందించిన బ్లాంకెట్, స్వెటర్స్ ను డీఎస్సీడీఓ విజయలక్ష్మీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం అన్ని రకాల వసతులను కల్పిస్తుందని అన్నారు.స్టూడెంట్స్ సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని సూచించారు.68 మంది విద్యార్థులకు బ్లాంకెట్స్ తో పాటు ఉన్ని దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలలో దొంగతనం చేసిన వ్యక్తి అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

సూర్య- ఐక్కనూర్

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ శివారులో ఈనెల 23వ తేదీ గురువారం రేణుక ఎల్లమ్మ ఆలయం, పెద్దమ్మ ఆలయాలలో గుర్తుతెలియని వ్యక్తులు ఆలయాల తాళాలు పగలగొట్టి, హుండి తాళాలు పగలగొట్టి నగదు దొంగిలించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ జరుపగా మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన నేతుల వినోద్ అనే యువకుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి అదనపు సంపాదన కొరకు ఆలయాలలో దొంగతనం చేసినట్లుగా గుర్తించి, విచారించగా అతను తను చేసిన నేరాన్ని అంగీకరించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు శనివారం నిందితుడు వినోద్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ప్రధానోపాధ్యాయుడు ఎంపిక

సూర్య,లింగంపేట్

జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు ఎంపిక కావడంతో లింగంపేట్ పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో అతనికి శనివారం శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.లింగంపేట్ మండలంలోని నల్లమడుగు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిని మండల పిఆర్టియు శాఖ వివిధ గ్రామాల ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.రాష్ట్రస్థాయిలో స్విమ్మింగ్ లో ప్రథమ బహుమతి తీసుకువచ్చి మండలానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు రవీంద్ర శర్మ,ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుధాకర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీ కాంత్ గౌడ్, మండల అసోసియేటెడ్ అధ్యక్షులు ఉపాధ్యాయులు పారు వివిధ గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కౌశిక్ నువ్వు ఎమ్మెల్యేవా వీధి రౌడీవా.......?

### - నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్

**సూర్య జమ్మికుంట**

ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే వారి సమస్యల పరిష్కారానికి అధికారులతో కలిసి పనిచేయ వలసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజా పాలనలో రౌడీల భాష మాట్లాడుతూ వీధి రౌడీ లాగా ప్రవర్తిస్తున్నాడని ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తుంటే ప్రజలు ఆయనను తరిమికొడుతున్నారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు అన్నారు జమ్మికుంట పట్టణంలో పదవీకాలం పూర్తి చేసుకుంటున్న మున్సిపల్ పాలకవర్గానికి ఆయన ఆత్మీయ సన్మానం జరిపారు వైస్ చైర్మన్ స్వప్నకోటి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య తో పాటు కాంగ్రెస్ కౌన్సిలర్లు అందరికీ సన్మానం జరిపారు ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులైన వారందరికీ అందుతాయన్నారు జనవరి 26 నుండి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నారని తెలిపారు



సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని లిస్టులో పేరు ఉన్నా లేకున్నా కూడా నిరంతరం దరఖాస్తులు తీసుకొని అర్హులైన ప్రతి నిరుపేదకు ఆరు గ్యారెంటీ పథకాలు అందేలా తాను కృషి చేస్తానని తెలిపారు.ప్రతిపక్ష నాయకులు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని వారి మాటలు నమ్మవద్దన్నారు స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రజా పాలనలో పాల్గొంటూ లేని విభేదాలు సృష్టిస్తూ ప్రజలు అసహ్యించుకునే విధంగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు మూడేళ్లు ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్ రెడ్డి పేద ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇప్పించలేదని డబుల్ బెడ్ రూమ్ కేటాయించలేదని విమర్శించారు ప్రజలకు అందే సంక్షేమ పథకాలు గ్రామాలలో జరిగే అభివృద్ధి పథకాలను అడ్డుకుంటే రానున్న రోజుల్లో ఎమ్మెల్యేకు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తగిన బుద్ధి చెపుతారని గ్రామాల్లో తిరుగనీయకుండా అడ్డుకుంటారని హెచ్చరించారు కోర్టులో కేసు కొట్టి వేసినందున జమ్మికుంట మార్కెట్ పాలకవర్గం త్వరలో కొలువుతుందని నియోజకవర్గం లోని అన్ని దేవాలయాలకు పాలకవర్గాలను ఏర్పాటు చేస్తామని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్పష్టం చేశారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందేలా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నిరంతరం వారికి సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరశురాములు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మహిళా నాయకురాలు పూదరి రేణుక గూడెపు సారంగపాణి పుల్లూరి సదానందం పెద్ది కుమార్ పర్లపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

### - జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్

**సూర్య జగిత్యాల అర్బన్**



పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్స వం సందర్భంగా శనివారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన ర్యాలీకి ముఖ్యఅతిథిగా ఆర్డిఓ మధుసూదన్ హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద మినీ స్టేడియం నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో, యువకులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని అందులో ఓటరు కీలకమని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కు కలిగి ఉండాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. భారత దేశ ఎన్నికలలో పాల్గొని తమకు నచ్చిన వ్యక్తిని ఎన్నుకోవడానికి భారత ఎన్నికల సంఘం ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించిందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 25 జనవరి 1950 సంవత్సరంలో ఏర్పాటు చేయబడింది కాబట్టి ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రవి కుమార్, అధికారులు, ప్రభుత్వ అధికారులు, డాక్టర్ గోపాల చారి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### మేయర్ సునీల్ రావు రూపంలో

# బిఆర్ఎస్ పార్టీకి పట్టిన శని వదిలింది

### -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్

**సూర్య కరీంనగర్ టౌన్**

మేయర్ సునీల్ రావు బిఆర్ఎస్ పార్టీని వదలి బిజెపి లో చేరడం ద్వారా కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీకి పట్టిన శని వదిలిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరిప్రసాద్ అన్నారు.కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఎదిగి అక్కడ కూడ మోసం చేసి బిఆర్ఎస్ పార్టీ చేరిన సునీల్ రావును మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ పార్లమెంట్ సభ్యులు ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ గార్ల వద్ద నమ్మకంగా ఉండి పదవులు పొంది పదవీకాలం ముగియగానే నిన్నటికదా బిజెపిని తిట్టిన సునీల్ రావు తన పదవీకాలం ముగియగానే తన మీద ఉన్న కేసుల భయంతో బిజెపిలో చేరుతున్నారు.సునీల్ రావు బిజెపిలో నేడు అధికారికంగా మాత్రమే ఈరోజు చేరుతున్నాడు కానీ వారు గత పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే సునీల్ రావు బిజెపి పార్టీ ఎంపి అభ్యర్థి అయిన బండి సంజయ్ తో చీకటి ఒప్పందం చేసుకుని సునీల్ రావును మేయర్ స్థానంలో కూర్చోబెట్టిన బోయినపల్లి వినోద్ కుమార్ గారినే వెన్నుపోటు పొడిచిన చరిత్ర సునీల్ రావుకే దక్కింది ఉసరవెల్లి కూడ సిగ్గు పడే విధంగా ప్రొద్దు తిరుగుడు పువ్వును కూడ మించిపోయి తన స్వలాభం కోసం అధికారం ఎక్కడ ఉండే అక్కడ వలిపోయే సునీల్ రావు బిజెపిలో కూడ ఎక్కువ కాలం ఉండడు అయిన రాజకీయ చరిత్రనే వెన్నుపోటులతో మొదలైంది జగపతిరావు దగ్గర నుండి మొదలు పెడితే



వినోద్ కుమార్ వరకు ఒక డజను మంది నాయకులను వెన్నుపోటు పొడిచిన చరిత్ర సునీల్ రావు కు ఉంది.గత అసెంబ్లీ ఎన్నికలలో గంగుల కమలాకర్ ను కూడ స్నేహితుడు అనికూడ చూడకుండా అసెంబ్లీ ఎన్నికలలో ఓడించటానికి ప్రయత్నం చేసిన చరిత్ర సునీల్ రావుదే.ఇప్పుడు మాత్రం బిఆర్ఎస్ పార్టీలో ప్రతి నాయకుడు, పార్టీ కార్యకర్తలు చాలా సంతోషంగా ఉన్నారు ఎందుకంటే ఈరోజు కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీకి పట్టిన శని వదిలిందని వారు సంబరాలు చేసుకునే పరిస్థితి వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# ఇలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య -కోరుట్ల**



ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి, మెట్పల్లి డి.ఎస్ రాములు పిలుపునిచ్చారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి జాతీయ రహదారి వెంబడి నంది చౌరస్తా వరకు కళాశాల విద్యార్థులతో పాటు రెవెన్యూ అధికారులు ,పోలీస్ అధికారులతో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు అనేది ఒక వజ్రాయుధమని దానిని ప్రతి ఓటు కలిగి ఉన్న వ్యక్తి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నికలలో ప్రజలు డబ్బులు, మందుకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఇట్యాల కిషన్, సీఐ సురేష్ బాబు ,ఎస్సై శ్రీకాంత్, రెవిన్యూ సిబ్బంది ,పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల యందు కళాశాల ప్రిన్సిపాల్ ఎ. నిర్మల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి జి. జగన్మోహన్ రెడ్డి ఓటు హక్కు గురించి, ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.మంచి సమ సమాజ నిర్మాణానికి ఓటు హక్కు అనేది ఒక ఆయుధం అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరిగే వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని, ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలకు హాజరు కావాలని సూచించారు.జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను ఉద్దేశించి జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డా. జి. వెంకటరాజిరెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, నిజమైన ప్రజాస్వామ్యం ఓటు హక్కు ద్వారానే వస్తుందని, ఓటును నోటు కోసం అమ్ముకోవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు కనకయ్య, కృష్ణవేణి, ఉమామహేశ్వరి, కరుణ, నిర్మల, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, రాధాకృష్ణ ,చారి, గ్రంధపాలకులు హేమలత, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, %చీూూ% వాలింటీర్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.




# అర్బన్ పార్క్ తో ప్రజలకు ఎంతో ఉపయోగం

### - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్.

### - 150 ఎకరాల విస్తీర్ణంలో అర్బన్ పార్క్ ప్రారంభం

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

జగిత్యాల జిల్లా ప్రజలకు అర్బన్ పార్క్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ప్రజలకు ఈ పార్కుని సందర్శించి ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.జగిత్యాల రూరల్ మండలం అంబారి పేట్ గ్రామంలో ఏర్పాటుచేసిన అర్బన్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమా ర్ తో కలసి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొ న్నారు. పార్కులో మొక్కను నాటి వాటర్ ప్లాంటేషన్ చేశారు. అర్బన్ పార్కును సందర్శించి పార్కులో ఏర్పా టు చేసిన బోర్డు మ్యాప్ ద్వారా అర్బన్ పార్క్ యొక్క సౌకర్యాలను మౌలిక వసతులను అటవీ శాఖ అధికా రులు కలెక్టర్ కి వివరించారు. అనంతరం పార్కులో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాటు క్లాక్ టవర్ ను ప్రారంభించారు.



జగిత్యాల జిల్లా ప్రజలకు ఈ పార్క్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ప్రజలకు ఈ పార్కుని సందర్శించి ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రజల జీవన పరిస్థితులు కాంక్రీట్ జంగల్ గా మారుతున్న పరిస్థితులలో అటవీ ప్రాంతాన్ని ప్రజల సౌకర్యం కోసం పార్కుగా మార్చడం హర్షించదగ్గ విషయమని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శర్వానంద్, జిల్లా ఫారెస్ట్ అధికారి ఎం.రవి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఆర్డీవో మధు సుధన్ , డిపిఓ, మదన్మోహన్, ఎంపీడీవో, ఫారెస్ట్ రేంజ్ అధికారి పద్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గౌరీ శ్రీనివాస్, అటవీ శాఖ అధికారులు, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిటికల్ మినరల్స్ మైనింగ్ రంగంలో సింగరేణికి పూర్తి సహకారం

## -ఐఐటీ హైదరాబాద్ మేథో విజ్ఞానాన్ని, సాంకేతికతను అందించేందుకు సంసిద్ధం

## -సింగరేణి సీఎండీ ఎన్.బలరాం, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బి.ఎస్.మూర్తి

**సూర్య, సెంటినరీ కాలనీ**

బొగ్గు మైనింగ్ రంగం లో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ లిథియం లాంటి క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సమక్షంలో ఇటీవల ఐఐటీ హైదరాబాద్ తో కీలక ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఒప్పందానికి కొనసాగింపుగా శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బి.ఎస్.మూర్తి నేతృత్వంలో ప్రొఫెసర్ల బృందం సింగరేణి సీఎండీ ఎన్.బలరాం నేతృత్వంలో డైరెక్టర్లు, సీనియర్ మైనింగ్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైంది. క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించేందుకు సింగరేణి చేస్తున్న ప్రయత్నాలకు హైదరాబాద్ ఐఐటీ పూర్తి సహకారం అందిస్తుందని ఆ సంస్థ డైరెక్టర్ బి.ఎస్.మూర్తి ఈ సందర్భంగా పేర్కొన్నారు. భవిష్యత్లో బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా క్రిటికల్ మినరల్స్ మైనింగ్, ప్రొసెసింగ్ లోనూ సింగరేణిని దేశంలో అగ్రగామి సంస్థగా తీర్చిదిద్దేందుకు మేథో విజ్ఞానాన్ని, సాంకేతిక సహకారాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశం లో క్రిటికల్ మినరల్స్ మైనింగ్ రంగంలో సంయుక్త పరిశోధన, అభివృద్ధి




ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వెహికిల్స్, మరియు ఎలక్ట్రానిక్స్ తయారీలో క్రిటికల్ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని బిఎస్.మూర్తి తెలిపారు. హరిత ఇంధనాన్ని ప్రోత్సహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో క్రిటికల్ మినరల్స్ మైనింగ్ ది కీలక పాత్ర అన్నారు. ఐఐటీ హైదరాబాద్ లో నిపుణులు ఈ రంగంలో ఇప్పటికే పరిశోధనలు చేస్తున్నారని, ఆస్ట్రేలియా లోని ప్రముఖ యూనివర్సిటీలైన మోనాష్, సిడ్నీలోని న్యూ సౌత్ వేల్స్ యూనివర్సిటీలతో ప్రత్యేక ఒప్పందం ఉందని చెప్పారు. అంతర్జాతీయ నిపుణుల సహకారంతో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి, మానవ వనరుల అభివృద్ధిలో భాగంగా సింగరేణి ఉద్యోగులకు ఐఐటీ ద్వారా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు అందించడం, వారి నైపుణ్యాలను మెరుగుపరచడం, మైనింగ్ రంగంలో డ్రోన్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఏంఎల్) వంటి ఆధునిక టెక్నాలజీలను అనుసంధానం చేయడానికి తోడ్పాటును అందిస్తామన్నారు. అలాగే ఐఐటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఇంక్యుబేషన్ కేంద్రాన్ని, అంకుర పరిశ్రమల యూనిట్లు కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరాం మాట్లాడుతూ.. సింగరేణితో మేథో విజ్ఞానాన్ని పంచుకోవడానికి ఐఐటీ హైదరాబాద్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. త్వరలోనే క్రిటికల్ మినరల్స్ పై సింగరేణి అధికారులకు అవగాహన కల్పించేందుకు ఐఐటీ హైదరాబాద్ నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేక వర్కుషాప్పు నిర్వహిస్తామన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న ఫ్లై యాష్ లోనూ అరుదైన ఖనిజాలు ఉన్నట్లు పరిశోధనల్లో తేలిందని, వీటిని వాణిజ్యపరంగా ఉపయోగించుకోవడానికి ఉన్న సాధ్యాసాధ్యాలపైనా పరిశీలించాలని ఐఐటీ హైదరాబాద్ బృందాన్ని కోరారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు , జి.వెంకటేశ్వరరెడ్డి, సింగరేణి భవన్ నుంచి జిఎం (కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, నిపుణులు సందీప్ హామిల్టన్, ఐఐటీ హైదరాబాద్ నుంచి ప్రొఫెసర్ నరసింహ, అసిస్టెంట్ ప్రొఫెసర్ అశోక్, కామరాజు తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతుల పంపిణీ

**- విద్యా రత్న అవార్డు గ్రహీత క్లబ్ ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి కి సన్మానం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సంద`ర్భంగా నిర్వహించిన చిత్ర లేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం కలవచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మెులుమురి శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశంలో మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. భారతదేశం యొక్క అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మిక నాయకులు, దేశ భక్తుడు, మాటలతో మంత్రముగ్ధులను చెయ్యగలిగే గొప్ప వక్త అని అన్నారు. బ్రతికింది కేవలం 39 సంవత్సరాలే కానీ మరొక 1000 సంవత్సరాలు గడిచిన కూడా చెరిగిపోని ముద్ర వేశారన్నారు. అలాంటి మహనీయుడి గురించి నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి దానికి సహకారం అందించిన పిల్లల తల్లిదండ్రులకు, పాఠశాల యజమాన్యానికి ప్రతి ఒక్కరికి లయన్స్ క్లబ్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఇటీవల బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా విద్యా రత్న అవార్డు అందుకున్న లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి ని స్కూల్ యాజమాన్యం తో కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, ప్రెసిడెంట్ ఆలస్కులు యజమాన్యం శ్రీనివాస్, అనిల్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**సూర్య కొత్తపల్లి**

బీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు న్యాయవాది కట్టెకోల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడక ముందు ఇష్టారా జ్యంగా హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా విఫలమైందని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లెనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

## దోపిడి, పీడనకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసు దేవ రెడ్డి**

**సూర్య కరీంనగర్ టౌన్**

పేద ప్రజలు,బడుగు బలహీన వర్గాల పక్షాన నికరంగా నిలుస్తూ దోపిడీకి,పీడనకు వ్యతిరేకంగా అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమిస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (%జూవీ% ) రాష్ట్ర నాలుగో మహాసభల ప్రారంభ సూచికగా జిల్లా పార్టీ కార్యాలయం ముకుంద లాల్ మిశ్రా భవన్ ఎదురుగా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలంలో పార్టీ నిర్వహించిన ఆందోళన,పోరాటాలు సాధించిన విజయాలను సమీక్షించుకొని ఈ మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి రాబోయే మూడు సంవత్సరాల కాలానికి ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు నిరంతరం ఉద్యమించిన చరిత్ర సిపిఎం దే అని అన్నారు. కుల,మత, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడటంతో పాటు ప్రజలు ఎదుర్కొనే అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గిట్ల ముకుంద రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేష్, జి రాజేశం,డి. నరేష్ పటేల్, కోనేటి నాగరాణి నాయకులు తిప్పారపు సురేష్, జీ తిరుపతి, గజ్జల శ్రీకాంత్,వినయ్, ఇసాక్,రోహిత్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్జీ-2 ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ వ్యాప్తంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి సంస్థ అన్ని ఏరియాల నుంచి ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసి సన్మానిస్తుంది. దీనిలో భాగంగా ఆర్జీ-2 ఏరియా నుంచి ఒక ఉత్తమ సింగరేణి యన్, ఉత్తమ అధికారి ఎంపికయ్యారు. అదే విధంగా పలువురు ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగింది. ఓసీపీ %-%3 ప్రాజెక్ట్ లో అసిస్టెంట్ చైన్ మెన్ గా పనిచేస్తున్న ఏం.ఉదయ భాస్కర రావ్ ,ఈపి ఆపరేటర్ గా పనిచేస్తున్న తుంగపిండి లింగయ్య, వకీల్ పల్లి మైన్ లో ఎల్.హెచ్.డి ఆపరేటర్ గా పనిచేస్తున్న చిన్నకుర్తి ముత్తయ్య, సర్ఫేస్ మైనర్/ కంటిన్యూస్ మైనర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న షేక్ అబ్దుల్ నదీమ్, ఓసీపీ %-%3 ప్రాజెక్ట్ సిహెచ్ పి జనరల్ మజ్దూర్ గా పనిచేస్తున్న బాదే సదన్ కుమార్, ఉత్తమ సూపర్వైజర్ లుగా ఆర్జీ-2 డివిజన్ వకీల్ పల్లి లో సీనియర్ మైనింగ్ సర్దార్ గా పనిచేస్తున్న బోయిన రాజారాం, ఉత్తమ అధికారు లుగా ఓసీపీ%-%3 లో డిప్యూటీ మేనేజర్ గా పనిచేస్తున్న కె.శంకరయ్య ను, ఉత్తమ సింగరేణియన్ గా ఓసిపి%-%3 ప్రాజెక్ట్ లో ఈపి ఆపరేటర్ గా పనిచేస్తున్న కామ వెంకటేశ్వర్లు ను ఎంపిక చేశారు. అర్జీ-2 ఏరియా డా.ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియం నందు నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకట య్య చేతుల మీదుగా ఏరియాలో గనుల వారిగా ఎంపిక చేసిన ఉత్తమ ఉద్యోగులను సన్మానించడం జరుగుతుంది. అదే విధంగా ఉత్తమ సింగరేణి యన్, ఉత్తమ అధికారి కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు జరిగే ప్రధాన వేడుకలలో సంస్థ సి%డ%ఎండి ఎన్.బలరాం చేతుల మీదుగా బహుమతులను అందుకోనున్నారు.

## ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యంని మార్చవచ్చు

**1సూర్య కొత్తపల్లి**

ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని మార్చవచ్చు అని ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును ప్రతి ఎన్నికలో సద్వినియోగం చేసుకోవాలని తద్వారా మంచి ప్రజాస్వామ్య బద్ధ మైన ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు కృషి చేసిన వారు అవుతారని తెలిపారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్య విలువలను ప్రతి పౌరుడు కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

## వేయి గొంతుకలు లక్ష డప్పుల సంస్కృతిక ప్రదర్శనని సభను విజయవంతం చేయాలన్న సింగరేణి మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్.

**సూర్య, యైటింక్లైన్ కాలనీ.**



8 వ కాలనీ పోతన కాలనీ లో జరిగిన సమావేశం లో మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో జరుగబోవు వేల గొంతులు లక్ష డప్పుల సంస్కృతుక ప్రదర్శనకి సింగరేణి లో ఉన్న ప్రతిఒక్క మాదిగ మాదిగ ఉపకులాల డప్పు సింగరేణి హెల్మెట్ పెట్టుకొని వచ్చి విజయవంతంగా చేయాలనీ సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేన్ పిలుపును ఇవ్వడం జరుగుతుంది %ంఏ% లో ఉన్న 59 కులాలకి సమన్యాయం జరగాలి అంటే ఎవ్వరి వాటా వారికిదక్కలంటే సుప్రీమ్ కోర్టు తీర్పును అమలు పర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం ఈ మహా కార్యక్రమం మన భవిష్యత్ తరాల పిల్లల కోసం వారి జీవితాల్లో వెలుగు నింపడం కోసం మనమందరం నడుము కట్టి ముందు నడవాలని ప్రతి ఒక్కరు డప్పు సంకనేసి చిర్రా సిటీకేతో దరువులేస్తూ ఉద్యమాన్ని నడిపిద్దాం సొప్పదండి దుర్గ ప్రసాద్ మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అస్సోసియేన్ కన్వీనర్ అద్కపురం చంద్రమౌళి , బొచ్చు శంకర్ ,సారయ్య ,నర్సింహారావు ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మాక్ పోలింగ్...

**సూర్య గంభీరావుపేట**




జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్(నమూనా ఎలక్షన్ ) నిర్వహించారు. ఓటరు నమోదు ఎన్నికల ప్రచారం పోలింగ్ ఓటింగ్ విధానం కౌంటింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐదో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఎన్నికలలో పోటీదారులుగా ఓటర్లుగా ఎన్నికల సిబ్బందిగా విధులు నిర్వహించి అలరించారు. హెచ్ ఎం శ్రీనివాస్ పర్యవేక్షణలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సంటి గంగారం, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఎస్ ఐ ఎల్ శ్రీకాంత్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీగా పోరాటలకు సిద్ధం అవుదాం

## - నగునూరి శేఖర్

**సూర్య, హుజురాబాద్:**



మా ఇల్లు మాకు కావాలనే నినాదంతో హుజురాబాద్ పట్టణంలో జర్నలిస్ట్ కేటాయించిన నివేషణ స్థలాల సాధన కోసం దశల వారి ఉద్యమాన్ని చేయనున్నట్లు టియుడబ్ల్యూజే(ఐజేయు) జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్ అన్నారు. శనివారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం శ్రీ సాయి కన్వెన్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నగునూరి శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇళ్ల స్థలాల పూర్తిస్థాయి కేటాయింపు కోసం పలుమార్లు కాంగ్రెస్ నాయకులతో పాటు ప్రజాప్రతినిధులకు, మంత్రులకు వినతి పత్రం అందించి నా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. టీయుడబ్ల్యూ పోరాటాలకు ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని, మన హక్కుల కోసం మరోసారి పోరాట బాట తప్పదని అన్నారు. స్థలాల కోసం మొదటగా సోమవారం నుంచి దశల వారి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. మొదటిరోజు ఎమ్మార్వో కి వినతి పత్రం అందించడంతో పాటు మిగతా అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అప్పటికి స్పందించకపోతే నిరసన కార్యక్రమాలతో పాటు దీక్షలు చేపడతామని, అంతటితోను సమస్య పరిష్కారం జరగకుంటే అమరణ దీక్ష వరకు కూడా వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలగందుల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు భరణి, హుజురాబాద్ ప్రెస్ క్లబ్ కన్వీనర్ ధర్మారెడ్డి, కో కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయికృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సుద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యరాజ్, సునీల్, సీనియర్ జర్నలిస్టులు ఆంజనేయ స్వామి, కోరం సుధాకర్ రెడ్డి, మామిడి రవీందర్, పరాంకుశం కిరణ్ కుమార్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి ఒక్కరు చెడు అలవాట్లకు దూరం గా ఉండాలని ఆరోగ్య అధికారిణి పద్మ అన్నారు. ఆర్జీ-2 డివిజన్ ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ఆర్జీ-2 ఏరియా వకీల్ పల్లి గని నందు మొదటి బదిలీ ఉద్యోగులకు ఆరోగ్య అధికారిణి పద్మ ఆరోగ్యం మరియు అలవాట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారు, మధుమేహం, బిపి ఉన్నవారు టైం ప్రకారం భోజనం చేస్తూ, టైం ప్రకారం నిద్రపోవాలని ప్రతి రోజు టైం ప్రకారం మందులు వాడుతూ వ్యాయామం, యోగా చేయాలని ఇక మద్యం, పొగాకు వంటి దూరలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విధిగా మెడికల్ చెకప్ చేపిస్తూ, ఏదైనా ఆరోగ్య సమస్య ఎదురైతే వెంటనే సమీపంలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమములో గని మేనేజర్ రవి కిరణ్, గని రక్షణ అధికారి రాంకుమార్, డివైపిఎం శ్యామ్ ప్రసాద్, ఫిట్ సెక్రటరీ రాజు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలు మానుకోవాలి.. చొప్పదండి ప్రకాష్

**సూర్య సిరిసిల్ల టౌన్**



జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల నుండి వేలకోట్ల రూపాయల పెట్టుబడులు తెస్తుంటే జీర్ణించుకోలేక కేటీఆర్ తప్పుడు మాటలు మాట్లాడడం సరికాదని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రకాష్ ఆరోపించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ నిన్నటి రోజు కేటీఆర్ కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలను వారు ఖండించారు.విదేశాల నుండి గతంలో ఎన్నడూ లేనివిధంగా వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొస్తున్న రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం కేటీఆర్ కు తలదన్నారు.అభివృద్ధికి అడ్డం కాదని వచ్చిన ప్రతి పైసలు ప్రజల కోసం సద్వినియోగం చేస్తామని తెలిపారు.అవినీతి అక్రమాలతో పది సంవత్సరాల పాలన సాగించిన కేటీఆర్ ఇప్పుడు వారి పనులు కావడంలేదని ఈర్షతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు.ఇక ముందైనా సోయి తెచ్చుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమస్యల్లో గడ్డం నరసయ్య, ఆకునూరు బాలరాజు,యేల్లే లక్ష్మీనారాయణ, కల్లూరు చెందన తదితరులు పాల్గొన్నారు.

## అనంతపల్లి లో నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభం

### - జెడ్పి సీఈఓ వినోద్

**సూర్య బోయినపల్లి..**

ప్రభుత్వ ఆదేశాలతో నేడు బోయినపల్లి మండలం అనంత పల్లి గ్రామంలో మధ్యాహ్నం ఒంటిగంటకు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్నట్లు జెడ్పి సీఈఓ వినోద్ తెలిపారు.మండలములో అనంతపల్లి గ్రామాన్ని ఎంపిక చేసుకొని నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. దరఖాస్తులను కంప్యూటర్లలో ఎంట్రీ చేసి అర్హులను గుర్తిస్తామని, మార్చి మాసం వరకు ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు.

## ఓటు హక్కు నీ జన్మ హక్కు

### -తహసీల్దార్ బోర్కరి రాంచందర్ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఓటు హక్కు నీ జన్మ హక్కు ని రామగిరి తహసీల్దార్ బోర్కరి రాంచందర్ రావు అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని సెంటినరీ కాలనీ లోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం విద్యార్థులు ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. రామగిరి తహసీల్దార్ బోర్కరి. రాంచందర్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు కళాశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అర్హత ఉన్న వారందరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ రమణ, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్, డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంభట్ల మానస, ఆర్.ఐ కే.మహేష్ బాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మన రాజ్యాంగమే మన బలం.. అందరం గౌరవించుకోవాలి

-సింగరేణి భవన్ సందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగప్రతి ఏర్పాటు కార్యక్రమంలో సీఎండీ ఎన్.బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ:**



76వ గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో హైదరాబాద్ సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగ ప్రతిని పొందుపరచడం జరిగింది. దీన్ని సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన దేశంలో రాజ్యాంగమే సర్వ శక్తివంతమైనదని, అదే ప్రజలందరి బలమన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అందరికీ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించాలన్న ఉద్దేశంతోనే రాజ్యాంగ ప్రతిని సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో పొందుపరిచినట్లు వివరించారు. భారత దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని ఇచ్చిన మహనీయులను ఎప్పుడూ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభాని, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం

### - మానకొండూర్ తహశీల్దార్ : రాజేశ్వరి

**సూర్య - మానకొండూర్ :**

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం అని మానకొండూరు తహశీల్దార్ రాజేశ్వరి అన్నారు.శనివారం మానకొండూర్ మండల కేంద్రంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ఓటు హక్కు వినియోగంపై నినాదాలు చేస్తూ మానకొండూరు పల్లె మీద బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం విద్యార్థు అధికారులు ఉపాధ్యాయులు మానవహారాన్ని ఏర్పాటు చేశారు.తహశీల్దార్ రాజేశ్వరి ఓటర్ ప్రతిజ్ఞను అందరి చేత చేపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరి 25న భారతదేశం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. 1950లో భారత ఎన్నికల సంఘం(%జుజ×%) స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేందుకు 2011 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని,దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు పోత్సహించేలా నేడు పలు కార్యక్రమాలు ఎన్నికల సంఘం నిర్వహిస్తుందని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మధుసూదనా చారి, నయాబ్ తహశీల్దార్ సమ్మయ్య, సీనియర్ అసిస్టెంట్ శైలజ, ఆర్.ఐ.లు పాహిమోద్దీన్, సతీష్,బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అధికారులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ 2 ఏరియాలో ఈ నెల 26వ తేదీన నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను డా. ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియం నందు ఉదయం 10.00 గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్లు డిజిఎం (పర్సనల్ %ద% అధికార ప్రతినిధి) ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, వనజ వెంకటయ్య హాజరు కానున్నారని తెలిపారు. మొదట జాతీయ జెండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది చే గౌరవ వందనం అనంతరం ఏరియా నుంచి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం, అనంతరం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు, పరిసర ప్రభావిత గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి రజిత

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బద్దెనపల్లి,లక్ష్మీపురం,గోపాల్ రావు పల్లి గ్రామాలలోని ఉప ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి ఎస్ రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఉప ఆరోగ్య కేంద్ర పరిధిలో అందుకున్న మాతా శిశు సంరక్షణ, రక్తపోటు,మధుమేహ వ్యాధులపై అందుతున్న సేవలను తనిఖీ చేశారు.ఆరోగ్య కార్యకర్తలకు, ఆశాలకు కేంద్ర ఆరోగ్య కార్యక్రమాలపై లక్ష్యాలు సాధించాలని,ఆరోగ్య సేవలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్య తీసుకుంటామని,ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చీర్లవంచ సూపర్వైజర్ రాజు,సిహెచ్ఓ లు బాలచంద్రం,సత్యనారాయణ, ఏఎన్ఎం లు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

### - రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రౌడీషీటర్స్, నేరగాళ్లకు ఎస్పీ వార్నింగ్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. శనివారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్స్ నేర చరిత్ర కలిగిన వారికి ఎస్పీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ పోలీస్ స్టేషన్లలో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా తమకు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ లో హాజరు కావాలని,లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెలుగులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న రౌడీ షీట్స్ ను తొలగించడం జరుగుతుందని ఆయన వివరించారు. రౌడీ, హిస్టరీ, అనుమానాస్పద, అల్లర్లలో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్ కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని ఎస్పి తెలిపారు.